ప్రజాశక్తి

బుధవారం 10 డిసెంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ఫిట్‌నెస్ చలానాల పెంపును నిరసిస్తూ..

నేటి నుంచి లారీల బంద్

- ఒంగోలులో ఫిట్ నెస్ నిలిపేయడం సరికాదు..
- ది ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి-శింగరాయకొండ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫిట్‌నెస్ చలానాలు పెంచడం లారీ యాజమానులకు తీవ్ర నష్టమని, అందుకు నిరసనగా లారీల బంద్ నిర్వహించనున్నట్లు ది ఆంధ్రప్రదేశ్‌లారీ ఓనర్స్ అసోసియేషన్ నిర్ణయించినట్లు అసోసియేషన్ ఉపాధ్యక్షులు చిగురుపాటి శేషగిరి తెలిపారు. బుధవారం నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. శింగరాయకొండలోని లారీ యూనియన్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెల 11న కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఫిట్‌నెస్ చలానాలను రాష్ట్ర ప్రభుత్వం కూడా యథాతదంగా పెంచినట్లు తెలిపారు. పెంచిన చలానాలను వెంటనే నిలుపుదల చేయాలన్నారు. 12 సంవత్సరాల వాహనాలు ఎక్కువగా ఓనర్ కం డ్రైవర్స్ కొనుగోలు చేసి లోకల్‌గా తిప్పుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన చలానాల వల్ల ఈ కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. చలనాలు చెల్లించలేక వందలాది వాహనాలు ▶ 2లో

ధర లేక దిగాలు

- ఏ పంటకూ మద్దతు ధర లభించని దుస్థితి
- ఏ పంటలు సాగు చేయాలో అర్ధం కాని స్థితిలో రైతులు
- గణనీయంగా తగ్గుతున్న వాణిజ్య, ఆహారధాన్యాల పంటల సాగు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గడిచిన ఏడాది బాపట్ల జిల్లాలో రెండు సీజన్లలోనూ సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయింది. ఖరీఫ్, రబీల్లో పంటల సాగు కోసం రైతాంగం ప్రకృతితో పోరాటం చేయాల్సి వచ్చింది. అవసరమైన సమయంలో వర్షాలు కురవక, పంట చేతికి అందివచ్చే దశలో వర్షాలు కురిసి రైతులు బేజారెత్తారు. ఈ కారణంగా జిల్లాలో రెండు లక్షల ఎకరాల్లో పంటల సాగు విస్తీర్ణం తగ్గింది. అష్టకష్టాలు పడి పంటలు పండించినా కొనే వారు లేక, తగిన ధర లభించక రైతులు వ్యవసాయం నుంచి పక్కకు తప్పుకునే పరిస్థితి తలెత్తంది. ఇప్పటికే భూములు కలిగి ఉన్న అత్యధిక రైతులు పంటల సాగు మానుకొని తమ భూములను కౌలుకిస్తున్నారు. వ్యవసాయం తప్ప మరేమీ తెలియని కౌలు రైతులు వ్యయప్రయాసల కోర్చి పంట సాగు చేసినా, తగిన ధర లభించక అప్పుల పాలవుతున్నారు.

ఈ ఏడాది కూడా అదే పరిస్థితి నెలకొంది. వరి సాగు విత్తన దశలో ఒకసారి, కోతల సమయంలో మరోసారి వర్షాలు కురవడం, అకాశం మేఘావృతమై ఉంటున్నందున రైతులు ఇక్కట్లు పడ్డారు. ఎలాగోలా వరి కోతలు పూర్తి చేస్తే ధాన్యంలో తేమ శాతం నిబంధన రైతులను నష్టాల పాల్జేస్తోంది. జిల్లాలో రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్ళు చేపట్టారు గానీ తేమ శాతం 17కి మించి ఉంటుంది. ఈ కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వరుసగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకునే పరిస్థితి లేక, ధాన్యంలో తేమ ఎక్కువగా ఉన్నందున రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరపై ధాన్యం అమ్మవలసి వస్తోంది. ప్రధానంగా రబీలో మిర్చి, శనగ, మొక్కజొన్న, వేరుశనగ, పెసలు, మినుము, జొన్న పంటల సాగు అత్యధికంగా జరుగుతుంది. కానీ ఈ రబీలో సదరు పంటల సాగు తగ్గిపోయింది. గతంలో మిర్చి సాగు చేసిన రైతులు ▶ 3లో

'ప్రకాశం' డిఇఒగా రేణుక

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రేణుక

జిల్లా విద్యాశాకాధికారి అత్తోట కిరణ్ కుమార్‌ను బదిలీ చేస్తూ విద్యాశాఖ రాష్ట్ర కార్యదర్శి కోన శశిధర్ మంగళవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారిగా పని చేస్తున్న సివి రేణుకను ఇక్కడకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. గత ఏడాది అక్టోబర్ 26 న డిఇఒగా బాధ్యతలు చేపట్టిన కిరణ్ కుమార్ కేవలం సంవత్సరం ఒక నెల మాత్రమే ఇక్కడ కొనసాగడం గమనార్హం. ప్రస్తుతం ఆయనకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. గతంలో పనిచేసిన గుంటూరు జిల్లా బోయపాలెం డైట్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా నియమిస్తున్నట్లు సమాచారం. కాగా కొత్తగా నియమితులైన సీవీ రేణుక నేడో, రేపో బాధ్యతలు స్వీకరిస్తారని అధికారులు తెలిపారు.

స్క్రబ్‌టైఫస్‌తో మహిళ మృతి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

నాగేంద్రం (ఫైల్)

మండలంలోని రుద్రవరం గ్రామానికి చెందిన మహిళ స్క్రబ్‌టైఫస్ వ్యాధితో మంగళవారం మృతి చెందింది. గ్రామంలో వాటర్‌ట్యాంక్ సమీపంలో నివాసముంటున్న కోయ నాగేంద్రం(55)కు నాలుగు రోజుల క్రితం ఒళ్లు నొప్పులు ఉండటంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంది. తగ్గకపోవడంతో ఒంగోలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంది. అయినా తగ్గకపోవడంతో వైద్యుల సూచన మేరకు గుంటూరు జిజిహెచ్‌కు బంధువులు ఆమెను తీసుకెళ్లారు. అక్కడ పరిస్థితి విషమించడంతో నాగేంద్రం మంగళవారం మృతిచెందారు. ఆమెకు భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. మండలంలో స్క్రబ్ టైఫస్‌కు సంబంధించి ఇది మొదటి కేసు. స్క్రబ్‌టైఫస్‌తో నాగేంద్రం మృతిచెందడంతో పంచాయతీ అధికారులు గ్రామంలో బ్లీచింగ్ చల్లించారు. వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ జె.నాగరాజు నిర్వహించారు.

మెడికల్ ఆఫీసర్ జె.నాగరాజు మాట్లాడుతూ తీవ్రమైన జ్వరం, తలపోటు, శరీరంపై పురుగుకుట్టిన లక్షణాలతో ఉన్నప్పుడు వెంటనే స్థానికంగా ఉన్న వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని, అందుకు సంబంధించిన రక్తపరీక్షలు వైద్య సహాయం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నట్లు తెలియజేశారు.

కౌలు రైతులు లేకపోతే

వ్యవసాయమే లేదు..

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి

కౌలు రైతులతో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి

ప్రజాశక్తి-పంగులూరు

కౌలు రైతులు లేకపోతే వ్యవసాయమే లేదని, కౌలు రైతును రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి అన్నారు. ఆరుగాలం కష్టపడి వ్యవసాయం చేసి పంటలు పండించే కౌలు రైతుకు రక్షణ కరువైందని, పోరాటం ద్వారా కౌలు రైతులు హక్కులు సాధించుకోవాలని చెప్పారు. మండలంలోని చందలూరు గ్రామంలో మంగళవారం రాత్రి కౌలు రైతులతో ఆమె మాట్లాడారు. కౌలు రైతుకు రక్షణ లేకుండా పోయిందని, ఎన్ని ప్రభుత్వాలు మారినా, పాలకులు మారిన విధానాలు మాత్రం మారటం లేదని, రోజురోజుకు వ్యవసాయ రంగాన్ని, కౌలు రైతులను సంక్షోభంలోకి నెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. భూమి మీద ఉండి వ్యవసాయం చేస్తున్న కౌలు రైతులు ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉండాల్సి వస్తుందని, వ్యవసాయంలో లేని భూ యజమానులు మాత్రం ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల రాయితీలను పొందుతున్నారని పేర్కొన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేక, పంట నష్ట పరిహారాలు, పంట రుణాలు అందక ఒకవైపు నష్టపోతున్నారు. మరోవైపు ప్రభుత్వం కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం వల్ల అధికారులు ఈ-క్రాప్ చేయడం లేదని, సబ్సిడీలు రావటం లేదని, చివరకు ▶ 2లో

నేటి నుంచి లారీల బంద్

(మొదటిపేజీ తరువాయి)

నిలుపుదల చేయాల్సి వస్తుందన్నారు. గతంలో రూ.900 నుంచి రూ.1400 వందలు ఉన్న చలానాలను ప్రస్తుతం రూ.14 వేల నుంచి రూ.30,000 వరకు పెంచినట్లు తెలిపారు. దీన్ని వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు తప్పవన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై ఆలోచించి వాహనదారులకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వాలు స్పందించక పోవడంతో బుధవారం నుంచి నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిట్‌నెస్ ఆపివేసి పక్క జిల్లా కేంద్రాలకు వెళ్లి ఫిట్నెస్ చేయించుకోవాలని రవాణాశాఖ అధికారులు చెబుతున్నారన్నారు. ఒంగోలులో కూడా ఫిట్‌నెస్ ఆపివేయడం సరికాదన్నారు. నెల్లూరు, గుంటూరు జిల్లాలకు వెళ్లి ఫిటినెస్ చేయించుకోవాలని చెబుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ సెక్రెటరీ అబ్దుల్ రహీం, వైస్ ప్రెసిడెంట్లు మునగాల వెంకటేశ్వర్లు, సయ్యద్ హుస్సేన్, బొడ్డు శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షుడు పామర్తి మాధవరావు, అల్లాభక్ష్, చుండూరి వెంకట్రావు, పాతకోట చంద్రశేఖర్, అడుసుమల్లి శ్రీనివాసరావు, అయినా బత్తిన రమేష్, లారీ యాజమానులు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులు లేకపోతే వ్యవసాయమే లేదు..

(మొదటిపేజీ తరువాయి)

పంటలను అమ్ముకునే హక్కు కూడా కౌలు రైతులకు ఉండటం లేదని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 80 శాతం పైగా వ్యవసాయాన్ని కౌలు రైతులే చేస్తున్నారని రమాదేవి అన్నారు. కౌలు రైతులు కూడా తమకు జరుగుతున్న అన్యాయంపై పోరాడాలని, ఐక్య ఉద్యమాలు చేయాలన్నారు. కౌలు రైతులు సంఘటితమైతే ప్రభుత్వం మెడలు వంచవచ్చని, అందుకు కౌలు రైతులంతా సిద్ధంగా ఉండాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ చందలూరు గ్రామంలో వ్యవసాయం మొత్తం కౌలు రైతులు చేతుల్లోనే ఉందని, కానీ భూమిపై హక్కులు మాత్రం కౌలు రైతులకు లేవన్నారు. గతంలో అనేక పోరాటాలు చేసిన చందలూరు గ్రామ దళితులు కౌలు పోరాటాలు కూడా సిద్ధం కావాలన్నారు. రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ, గత సంవత్సరం పండించిన నల్ల బర్లి పొగాకును ప్రభుత్వం పూర్తిగా కొనలేదన్నారు. మిగిలిపోయిన పొగాకును ఏమి చేయాలో అర్థం కాక రైతులు నతమతమవుతున్నారన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి, కౌలు రైతు సంఘం నాయకులు నాయపాము ప్రభాకర్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ జిల్లా జడ్జి - కమ్ - 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు : ఒంగోలు

EP NO 30/2024 IN OS NO 134/2015

Between:

మండవ దినకర్ ...డి.హెచ్.ఆర్

మరియు

గంజి వెంకట్రావు ...జెడిఆర్

వేలం ప్రకటన

పై నెంబర్ EP ని డిక్రి హోల్డర్ దావా బాకీ రాబట్టుకొను నిమిత్తము దాఖలు చేయగా పై కోర్టు వారు జే.డి.ఆర్ క్రింది షెడ్యూలు ఆస్తిని తేది 05.01.2026 న ఉదయం గం 10.30 నిమిషాల నుండి వేలము జరుపబడునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది

షెడ్యూలు

ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్, టంగుటూరు మండలం,టంగుటూరు గ్రామ సర్వే నెంబర్ 901/2, డోర్ నెంబర్ 1-200/1 మూడంతస్తుల ఆర్.సి.సి.బిల్డింగు మరియు ఖాళీ స్థలము మొత్తము విస్తీర్ణము య 0-03/1/8సెంట్లు లేక 151.25 చదరపు గజాల, ఆస్తికి హద్దులు.

తూర్పు : రోడ్డు,
దక్షిణం :కత్తి వెంకటేశ్వర్లు గారి భూమి,
పడమర : మాదాల కోటయ్య గారి భూమి
ఉత్తరం : కత్తి వీరభద్రయ్య గారి భూమి

పై హద్దులలోని మూడంతస్తుల భవనము డోర్స్, డోర్ ఫ్రేమ్స్ ,ఇతర ఫిట్టింగ్స్ మరియు ఇతర ఈజ్ మెంట్ తో సహా హక్కులతో

వేలం తేది: 05.01.2026
ఫర్ ధర్ హీరింగ్ తేది :20.01.2026
డి.హెచ్.ఆర్ విలువ రూ:30.00.000/-
అమీనా విలువ రూ: 40.00.000/-
మార్కెట్ విలువ రూబీ 57,24,350/-

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
యస్.వి. మల్లిఖార్జున రావు
పి. బ్రహ్మయ్య
ఎ. రవికుమార్,
టి. సుకన్యాదేవి,
యస్. ప్రదీప్ చంద్ర చౌదరి
డి.హెచ్.ఆర్ తరపున న్యాయవాదులు
ఒంగోలు

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE CHEVELLA RANGA REDDY DISTRICT AT: CHEVELLA

O. S. No. 237 of 2025

Between:-
Chakali Shankaraiah ....Plaintiff
AND
Chakali Anthamma & Others ....Defendants

To,
Muppaalaneni Sujatha w/o M.Somaiah, aged about 65 Yrs, Occ: House wife, R/o H.No.6-12, Narsayapalem, Bapatla Mandal, Guntur District. (Defendant No.14)

Please take notice that the plaintiff filed the above mentioned suit against the Defendants for partition and separate possession in respect of land bearing Sy. No. 28/A admeasuring Ac.7-02 Gts, Sy. No. 125/A admeasuring Ac.1-00 Gts. and Sy. No. 137 admeasuring Ac. 0-13 Gts. situated at Devrampally Village, Chevella Mandal, Ranga Reddy District and said suit stands posted on 30-12-2025 for your appearance.

Hence please make it convenient to appear before the Hon'ble Junior Civil Judge Chevella court on 30-12-2025 at 10-30 A.M. failing which the matter will be decided as per law.

"BY ORDER OF COURT"
C.Ravi Shanker Goud
Advocate
Main Road Moinabad
Ranga Reddy District

CHANGE OF SURNAME AND NAME

I, **DILAWER KHAN** (Old Name), **S/o. RASUL KHAN** resident of 1-274-13-2, 7th line, Islampeta - 2, Ongole, Prakasam District, Pin Code - 523001, Andhra Pradesh, India. I have Changed my Surname and Name as **MOHAMMAD DILWAR KHAN** (New Surname and Name) **S/o. RASUL KHAN.** Hereafter my surname and name is known as **MOHAMMAD DILWAR KHAN** (New Surname and Name) **S/o. RASUL KHAN.**

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

H.M.O.P 14/2025

సత్తేలి రవికుమార్ ...పిటిషనర్

వర్సస్

సత్తేలి నాగలక్ష్మి వగైరాలు ...రెస్పాండెంట్స్

టు,

1వ రెస్పాండెంట్ చిరునామా :
సత్తేలి నాగలక్ష్మి భర్త రవి కుమార్,
హిందూ, వయస్సు 28 సంవత్సరాలు,
గృహిణి, రావిపాడు గ్రామం,
కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ: 27-12-2025న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 08-12-2025

ఇట్లు
శ్రీ ఎ.తిరుమల ప్రసాద్,
పిటిషనర్ పరం అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. **9393442442**

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE CHEVELLA RANGA REDDY DISTRCT AT: CHEVELLA

I.A. No. 590 of 2025
IN
O. S. No. 237 of 2025

Between:-
Chakali Shankaraiah ...Petitioner/Plaintiff
AND
Chakali Anthamma& Others ...Respondents/Defendants

To,
Muppaalaneni Sujatha w/o M.Somaiah, aged about 65 Yrs,Occ: House wife, R/o H.No.6-12, Narsayapalem, Bapatla Mandal, Guntur District. (Defendant No.14)

Please take notice that the plaintiff filed the above mentioned suit against the Defendants for partition and separate possession in respect of land bearing Sy. No. 28/A admeasuring Ac.7-02 Gts, Sy. No. 125/A admeasuring Ac.1-00 Gts. and Sy. No. 137 admeasuring Ac.0-13 Gts. situated at Devrampally Village, Chevella Mandal, Ranga Reddy District and said suit stands posted on 30-12-2025 for your appearance.

Hence please make it convenient to appear before the Hon'ble Junior Civil Judge Chevella court on 30-12-2025 at 10-30 A.M. failing which the matter will be decided as per law.

"BY ORDER OF COURT"
C.Ravi Shanker Goud
Advocate
Main Road Moinabad
Ranga Reddy District

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P 49/2024 IN O.S 592/2019

చీతిరాల సీతా రామాంజనేయులు ...డి.హెచ్.ఆర్

వర్సస్

కోటా నాగేశ్వరరావు ...జే.డీ.ఆర్

వేలం ప్రకటన

పై నెంబరు అమలు అర్జీలో షెడ్యూలు స్థిరాస్థిని శ్రీ కోర్టువారు 15/12/2025 వ తేదీన ఉదయం 10:30 గంటల లగాయతు వేలం వేయుదురు. వేలంలో సవాలుదార్లు పాలుగొనవచ్చును.

షెడ్యూలు

ప్లాట్ నెం 102, పి.ఎస్.వి రెసిడెన్సీ అపార్టుమెంటు, గిద్దలూరు పురపాలకసంఘం లోని 2వ వార్డు, 4వ బ్లాక్, శివరామయ్య వీధి, గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం, గిద్దలూరు సబ్-రిజిస్ట్రార్, జిల్లా రిజిస్ట్రేషన్ మార్కాపూర్, ప్రకాశం జిల్లాలో ఉంది.

స్థిరాస్థి వివరము

సర్వే నెం 443, ప్లాట్ నెం 102, విస్తీర్ణం 1088 చదరపు గజాలు లేక 1170 చదరపు అడుగులు లేక 27.13 చదరపు మీటర్లు అవుట్ ఆఫ్ ఇట్ 32.3/9 చదరపు గజాలు లేక 27.13 చదారపు మీటర్లు

హద్దులు

తూర్పు: కామన్ కారిడార్
పడమర: ప్లాట్ నెం 101, ప్లాట్ నెం 102 మధ్య ఖాళీ స్థలం
ఉత్తరం: ప్లాట్ నెం 102, ప్లాట్ నెం 103 మధ్య ఖాళీ స్థలం
దక్షిణం: ఖాళీ స్థలం

పిటిషన్ లో కనబరచిన మార్కెట్ విలువ/
డిహెచ్ఆర్ విలువ రూ 6,42,335-00
అమీనా విలువ రూ 12,00,000-00

// కోర్టు వారి అనుమతిన //

తేదీ: 21-11-2025
స్థలం : గిద్దలూరు

ఇట్లు
శ్రీ డి.సిద్దయ్య,
డి.హెచ్.ఆర్ తరుపు న్యాయవాది,
గిద్దలూరు

విజన్ బిల్డింగ్‌పై శిక్షణ

తాళ్ళూరు: స్థానిక వెలుగు కార్యాలయంలో విజన్ బిల్డింగ్‌పై శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సంఘ ఒబికి విజన్ బిల్డింగ్ పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎం.సుజాత, ఎపిఎం పి.దేవరాజ్, సీసీలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 305/2025

అంబటి కాశి రత్నం ...వాది

వర్సస్

గుమ్ముల వెంకట రంగయ్య ...ప్రతివాది

టు,

ప్రతివాది చిరునామా :
గుమ్ముల వెంకట రంగయ్య తండ్రి రంగయ్య,
వయస్సు 61 సం॥లు, హిందూ, రిటైర్డ్ ఉద్యోగి,
హౌస్ నెం: 2-23, ముత్రాసుపల్లి గ్రామం,
కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి దావా పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ: 12-12-2025న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 09-12-2025

ఇట్లు
ఎన్. అహల్య,
న్యాయవాది, గిద్దలూరు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లు అయిన **(1) బండి సుజాత తండ్రి సుబ్బారెడ్డి,** నివాసము కూకట్‌పల్లి, హైదరాబాద్, **(2) బండి మురళి తండ్రి సుబ్బారెడ్డి,** నివాసము వెంకట్రావు నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, అనువారు ఇచ్చిన సంజాయిషీ మేరకు షేక్ బషీర్ తండ్రి దస్తగిరి, నివాసము వాటర్‌ట్యాంకు దగ్గర, శ్రీనగర్ కాలనీ, బేతంచర్ల గ్రామం & మండలం, కర్నూలు జిల్లా మరియు **(2) పఠాన్ కాలేషావలీ ఖాన్ తండ్రి మహబూబ్ ఖాన్,** నివాసం డోర్ నెం.2-209, ఒ.సి.రోడ్డు, జె.పంగులూరు గ్రామం & మండలం, ప్రకావం జిల్లా అనువారలు మరియు తత్ సంబంధీకులకు తెలియజేయుట ఏమనగా, నా క్లయింట్లు కున్ను మరియు **(1) షేక్ బషీర్, (2) పఠాన్ కాలేషావలీ ఖాన్** అను వారల మధ్య కుదిరిన అగ్రిమెంటు షరతుల ప్రకారము దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని వారు అమ్మజూపగా, నా క్లయింట్లు కొనుగోలు చేయుటకు కుదిరిన షరతుల ప్రకారం తేది.**03-02-2025**న గది ఒక్కింటికి రూ.**1,92,000/-**లు చొప్పున ఖరారు పడిన మీదట చెల్లించిన అడ్వాన్సు అమౌంట్ రూ.**39,00,000/-**లు ముట్టినందున నా క్లయింట్లు పేరిటకు ససాక్షికముగా అగ్రిమెంట్ ఆఫ్‌సేల్‌ను వ్రాయించి ఇచ్చిన మీదట తేది. **25-03-2025**న మరో రూ.**10,00,000/-** లను పార్ట్‌పేమెంట్‌గా చెల్లించిన మీదట, విక్రయ క్రయధనములోనికి మొత్తము రూ.**49,00,000/-** లు చెల్లించిన మీదట ఎండార్సుమెంట్ కూడా చేయడమైనది.

దరిమిలా నా క్లయింట్లు అనేక పర్యాయములు రిజిష్టరు చేయమని అందుకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు మరియు లీగల్ క్లియరెన్సులు స్వయంగా అడిగినప్పటికి, సదరు ఎక్జిక్యూటెంట్ మాయ మాటలు చెప్పుచూ, దురుద్దేశ్యపూర్వకంగా, తగు సమాచారమును ఇవ్వకుండా ఉన్న మీదట, నా క్లయింట్లుకు తేది.**17-11-2025** తో వారి తరపున వారి వకీలుగారు అయిన **షేక్ అల్లాబక్షు** ద్వారా అబద్ధపు సంగతులతోటి నోటీసు మరియు రిప్లయి నోటీసు తేది.26-11-2025 రీజాయిండర్ 04-12-2025 లను ఎక్సేంచ్ మీదట, నా క్లయింట్లుకు తెలియ వచ్చినది ఏమనగా, సదరు (1) షేక్ బషీర్ (2) పఠాన్ కాలేషావలీ ఖాన్ అను వారలు వాస్తవ విషయములను మభ్య పెట్టి, ఈ దిగువ షెడ్యూలు ఆస్తులను అక్రమ లాభము కొరకు అమ్మే ప్రయత్నములు చేయుచున్నారని తెలియవచ్చినది.

కావున ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయుట ఏమనగా ఈ దిగువ షెడ్యూలు ఆస్థికి సంబంధించి ఎట్టి, విక్రయ లావాదేవీలు, అగ్రిమెంటు, వగైరాలు రహస్యంగా జరిపిన యెడల అట్టి విషయములన్ని చట్ట వ్యతిరేఖములు మరియు అక్రమ వ్యవహారములు, అట్టివారిపైన నాక్లయింట్లు సంబంధిత న్యాయస్థానములో చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకొనునని ఈ నోటీసు ద్వారా రూఢిగా తెలియచేయడమైనది.

ఎ-షెడ్యూలు : ప్రకాశం జిల్లా, స.రి.ఇలాకా, ఒంగోలు మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలో చేరిన ముక్తినూతలపాడు గ్రామ సర్వే నెంబరు 163/3 రులోని, ప్లాటు నెం.12 రులోని 177.77 చ.గ.లు విస్తీర్ణముగా గల ఖాళీ స్థలమునకు హద్దులు : **తూర్పు:** ప్లాటు నెం.13 రు స్థలం ఈ దిశ 40 అ.లు. **దక్షిణము :** ప్లాటు నెం. 29 రు స్థలం ఈ దిశ 40 అ.లు. **పడమర :** ప్లాటు నెం.11 రు స్థలం ఈ దిశ 40 అ.లు. **ఉత్తరము :** సర్వీస్ రోడ్డు ఈ దిశ 40 అ.లు.
ఈ హద్దులలోని 1600 చ.అ.లు లేక 177.77 చ.గ.లు లేక 148.615 చ.మీ.లు లేక 22 గదుల 16 చ.అ.లు విస్తీర్ణముగా గల ఖాళీ స్థలమునున్నూ.

బి-షెడ్యూలు : ప్రకాశం జిల్లా, ఒంగోలు, స.రి.ఇలాకా, ఒంగోలు మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలో చేరిన ముక్తినూతలపాడు గ్రామ సర్వే నెంబరు 163 మరియు సర్వే నెం.164 రులో ఏక ప్రదేశముగా ఉండా ఉన్న భూమిలో సర్వే నెం.163రులోని య.12-14 సెంట్లుగా ఉండి దరిమిలా సబ్ డివిజన్ కాబడిన సర్వే నెం.163/3రుగా నమోదు కాబడిన య.2-30 సెంట్లు లోని య.1-00రు సెంట్లులో, ప్లాను దాఖలా ప్లాటు నెం.29 రులోని 2600 చ.అ.లు విస్తీర్ణముగా గల ఖాళీ స్థలమునకు హద్దులు : **తూర్పు:** ప్లాను దాఖలా ప్లాటు నెం.28 రులోని స్థిరాస్థి ఈ దిశ 65 అ.లు. **దక్షిణము :** 25 అడుగుల వెడల్పు గల బజారు, ఈ దిశ 40 అ.లు. **పడమర :** ప్లాను దాఖలా ప్లాటు నెం.30 రులోని స్థిరాస్థి ఈ దిశ 65 అ.లు. **ఉత్తరము :** నాగుబోయిన అమర్నాద్ గారి తాలూకు ప్లాను దాఖలా ప్లాటు నెం.12 రులోని స్థిరాస్థి ఈ దిశ 40 అ.లు.
ఈ హద్దులలోని 2600 చ.అ.లు లేక 288.8/9 చ.గ.లు లేక 241.550 చ.మీ.లు లేక 36 గదుల 08 చ.అ.లు విస్తీర్ణముగా గల ఖాళీ స్థలమునున్నూ.

సి-షెడ్యూలు : ప్రకాశం జిల్లా, ఒంగోలు, స.రి.ఇలాకా, ఒంగోలు మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలో చేరిన ముక్తినూతలపాడు గ్రామ సర్వే నెంబరు 163/3రులోని ప్లాను దాఖలా ప్లాటు నెం.13రులో 288 చ.గ.లు విస్తీర్ణముగా గల స్థలములో రోడ్డు విస్తరణ నిమిత్తము యన్-హెచ్-5 వారి క్రింద పోను మిగిలిన 120 చ.గ.లు విస్తీర్ణముగా గల ఖాళీ స్థలమునకు హద్దులు : **తూర్పు:** అన్నపురెడ్డి రాదిక గారి ప్లాటు నెం.14 రు స్థిరాస్థి ఈ దిశ 27 అ.లు. **దక్షిణము :** ప్లాటు నెం.28 ఈ దిశ 40 అ.లు. **పడమర :** నాగుబోయిన అమర్‌నాధ్ గారి ప్లాటు నెం.12రు స్థలం, ఈ దిశ 27 అ.లు. **ఉత్తరము :** 25 అడుగుల వెడల్పు గల రోడ్డు, (యన్,హెచ్-5 రోడ్డు), ఈ దిశ 40 అ.లు.
ఈ హద్దులలోని 1080 చ.అ.లు లేక 120 చ.గ.లు లేక 100.332 చ.మీ.లు లేక 15 గదుల విస్తీర్ణముగా గల ఖాళీ స్థలమునున్నూ.

డి-షెడ్యూలు : ప్రకాశం జిల్లా, ఒంగోలు, స.రి.ఇలాకా, ఒంగోలు మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలో చేరిన ముక్తినూతలపాడు గ్రామ సర్వే నెంబరు 163 మరియు సర్వే నెం.164 రులో ఏక ప్రదేశముగా ఉండి భూమిలో సర్వే నెం.163రులోని య.12-14 సెంట్లుగా ఉండి దరిమిలా సబ్‌డివిజన్ కాబబడిన సర్వే నెం.163/3రుగా నమోదు కాబడిన య.2-30 సెంట్లు లోని య.1-00రు సెంట్లులో, ప్లాను దాఖలా ప్లాటు నెం.28 రులోని 2600 చ.అ.లు విస్తీర్ణముగా గల ఖాళీ స్థలమునకు హద్దులు : **తూర్పు:** ప్లాను దాఖలా ప్లాటు నెం.27 రు స్థిరాస్థి ఈ దిశ 65 అ.లు. **దక్షిణము :** 25 అడుగుల వెడల్పు గల బజారు, ఈ దిశ 40 అ.లు. **పడమర :** ప్లాను దాఖలా ప్లాటు నెం.29 రు స్థిరాస్థి ఈ దిశ 65 అ.లు. **ఉత్తరము :** గుళ్ళాపల్లి హనుమంతరావు గారి తాలూకు ప్లాను దాఖలా ప్లాటు నెం.13రు లోని స్థిరాస్థి, ఈ దిశ 40 అ.లు.
ఈ హద్దులలోని 2600 చ.అ.లు లేక 288.8/9 చ.గ.లు లేక 241.550 చ.మీ.లు లేక 36 గదుల 08 చ.అ.లు విస్తీర్ణముగా గల ఖాళీ స్థలమునున్నూ.

స్థలం : ఒంగోలు
తేది : 09-12-2025

ఎన్.యస్.చక్రవర్తి
అడ్వకేట్, ఒంగోలు.
సెల్ : 9440337776

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-వెలిగండ్ల

వెలిగండ్ల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. కొత్త నరసింహపురం పాఠశాలలో జిల్లా ఫ్లోరోసిస్ అధికారి డాక్టర్ అనిల్ కుమార్ ఫ్లోరోసిస్ వ్యాధి లక్షణాలు, నివారణ తదితర అంశాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సైకం శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ రేష్మ, డాక్టర్ మోనా రసూల్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణతో పేదలకు నష్టం కలుగుతుందని, పిపిపి విధానాన్ని ఉప సంహరించుకోవాలని వైసిపి నాయకులు డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ టంగుటూరు మండలం అనంతరం పంచాయతీ పరిధి లోని పసుముద్ర గ్రామం, కేటుపాలెం గ్రామం, తేటపురం గ్రావమాల్లో వైసిపి మండల ప్రధాన కార్యదర్శి మర్రి భాస్కర్ రెడ్డి ఆద్వర్యంలో సంతకాలు సేకరించారు. అనంతరం గ్రామంలో వైసిపి టంగుటూరు మండల అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు ఆధ్వరయంలో సంతకాలు పత్రులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అర్జున్, కాసుకుర్తి వెంకటేశ్వర్లు , నాగిరెడ్డి , చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ధర లేక దిగాలు

(మొదటిపేజీ తరువాయి)

అత్యధికులు గడచిన రెండేళ్లుగా నష్టపోతూ వచ్చారు. పెట్టుబడి వ్యయం పెరగడం, దిగుబడి వచ్చినా ధర లేకపోవడం, ఎక్కువగా చీడపీడలు ఆశిస్తున్న కారణంగా మిర్చి సాగుకు రైతులు వెనకంజ వేశారు. శనగ కూడా ఆశించిన దిగుబడులు రాక, ధర లేక రైతులు నష్టపోతూ వచ్చారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గడచిన రెండేళ్ళుగా లక్షల క్వింటాళ్ళ శనగ నిల్వలు కోల్డ్ స్టోరేజీల్లో ఉండిపోయాయి. మద్దతు ధర పలికితే అమ్ముకుందామని రైతులు ఉండగా తగిన ధర మాత్రం రావడం లేదు. గత సంవత్సరం రూ.10 వేల వరకు ఉన్న క్వింటాల్ శనగ ధర ఇప్పుడు రూ.5,400కి పడిపోయింది. మొక్కజొన్న పంట పరిస్థితి కూడా ఇదేరకంగా ఉంది. గతంలో మొక్కజొన్నకి క్వింటా రూ.2,400 చొప్పున ధర ఉంది. రైతులు అత్యధికంగా సాగు చేశారు. ప్రస్తుతం క్వింటాకి రూ.700 ధర తగ్గింది. వర్షాల కారణంగా దిగుబడి తగ్గి, ధర లేక రైతులు దిక్కుతోచని స్థితిలోఉన్నారు.

రెండేళ్ల క్రితం వైట్‌బర్లీ, బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేసిన రైతులు లాభాలు చవిచూశారు. ఎకరా పొగాకు సాగుకు లక్షన్నర వరకు పెట్టుబడి ఖర్చులు కాగా, లక్షన్నర మేర లాభాలు వచ్చాయి. దీంతో మరుసటి ఏడాది రైతులు అత్యధికంగా పొగాకు సాగు చేశారు. బాపట్ల జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 17 వేల ఎకరాలు కాగా, 70 వేల ఎకరాల్లో పొగాకు సాగు చేశారు. మిర్చి, శనగ, పత్తి సాగు బదులుగా రైతులు పొగాకు సాగు చేశారు. కానీ ధర కాదు కదా బర్లీ పొగాకు కొనేవారు లేకపోయారు. రైతుల ఆందోళన కారణంగా ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనడం జరిగింది. అది కూడా 13,450 మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నారు. ఇంకా రైతుల వద్ద సుమారు 20 వేల టన్నుల నల్లబర్లీ నిల్వలు ఉండిపోయాయి. దీంతో ఈ సీజన్‌లో నల్లబర్లీ పొగాకు సాగును నిషేధించారు. ప్రత్యామ్నాయంగా ఏ పంట సాగు చేయాల్లో అర్థం కాని స్థితిలో రైతులున్నారు. పత్తి, మిరప, శనగ సాగు చేసినా ధర లేదు. వేరుశనగ, మినుము లాంటి పంటలు కొంత ప్రాంతంలోనే సాగు చేసే వీలు ఉంది. ఈ కారణంగా మిర్చితో సహా పప్పు, చిరు ధాన్యాలు, నూనె గింజల పంటల సాగు నిలిచిపోయింది. గతేడాదితో పాటు ఈ ఖరీఫ్‌లో తుఫానులు, భారీవర్షాల కారణంగా పంటనష్టం జరిగింది. తిరిగి మళ్లీ సాగు కోసం పెట్టుబడులు పెట్టి, రైతుల పంటసాగు ఖర్చులు రెట్టింపయ్యాయి. తోటి రైతులు పంటల సాగు కోసం పడుతున్న కష్టాలు గమనించిన రైతులు అత్యధికులు ఈ ఏడాది పంటలసాగు సమాయత్తం కాలేదు. ఆర్థిక స్తోమత ఉన్నవారు, అప్పులు దొరికిన రైతులు పంటలసాగు చేసి ఇబ్బందుల పాలయ్యారు. దీంతో పాటు భూములు కలిగిన రైతులు అత్యధికులు స్వయంగా పంటలు సాగు చేయడం లేదు. తమ భూములు కౌలుకు ఇస్తున్నారు. కౌలు దారులు బాగా నష్టపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 'రైతన్న మీకోసం' అంటూ మొక్కుబడి పిలుపులు ఇవ్వడం కాకుండా రైతులు సాగు చేసిన పంటలకు తగిన మద్దతు ధర లభించేలా చర్యలు చేపట్టవలసి ఉంది.

సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి-దర్శి

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ అదాలత్, అవగాహన సదస్సు నిర్వహించినట్లు సిజిఆర్ఎఫ్ ఛైర్‌పర్సన్ మరియు సీనియర్ న్యాయమూర్తి ఎన్.విక్టర్ తెలిపారు. స్థానిక పిటిఎస్ కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సమస్థ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల అదాలత్, అవగాహన సదస్సు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.శ్రీనివాసులు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.విక్టర్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ ఈ సదస్సు విద్యుత్ సమస్యలను పరిష్కరించుకునేందుకు మంచి అవకాశమని తెలిపారు. సదస్సులో వచ్చిన అర్జీలను ఇక్కడే పరిష్కరించేందుకు తమ వంతు కషి చేస్తామని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కరించి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించాలన్నారు. సూర్య ఘర్ పథకం గురించి అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ సోలార్

అర్జీలు స్వీకరిస్తున్న సీనియర్ న్యాయమూర్తి ఎన్.విక్టర్

విద్యుత్‌ను ఏర్పాటు చేసుకొనేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక సిబ్బంది డి.కష్ణనాయక్, ఆర్థిక సభ్యులు కె.కష్ణ, జిల్లా పర్యవేక్షణ అధికారి కె.వెంకటేశ్వర్లు, స్వతంత్ర సభ్యులు ఏ.సునీత, సభ్యులు సుబ్బారావు, డిఇలు పి.రవికుమార్, డి.హరిబాబు, ఎఇలు, సచ్చున్ కుమార్, వేణుగోపాల్ రామకష్ణ, అంకబాబు, హరీష్, ఎస్కె.నాగూర్‌షా తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రత పాటించాలి : సిఐ

ప్రజాశక్తి-దర్శి

రహదారి భద్రత, నిబంధనలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సిఐ వై. రామారావు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద రహదారి భద్రతా నిబంధనలపై మంగళవారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రామారావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నట్లు తెలిపారు. పోలీసులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రమాదాలు తగ్గడం లేదన్నారు. ప్రమాదాల నివారణకు రోటరీ క్లబ్బు లైన్స్ క్లబ్, మానవతా సంస్థ, రాజకీయ పార్టీల నాయకులు రోడ్ సేఫ్టీలో మెంబర్లుగా చేరి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ ప్రతినిధులు దేవత ప్రసాదు, కపురం శ్రీనివాసరెడ్డి, రోటరీ క్లబ్ నాయకులు

మాట్లాడుతున్న సిఐ రామారావు

లక్ష్మీనారాయణ, లైన్స్‌క్లబ్ నాయకులు కల్లూరి విద్యాసాగర్, భూదాల ఆంజనేయులు, న్యాయవాది రామాంజనేయులు, సంఘ సేవకుడు జివి.రత్నం, దర్శి టిడిపి పట్టణ అధ్యక్షుడు పులలుచెరువు చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఇంటూరి ఆదాముకు టిడిపి నాయకుల నివాళి

ప్రజాశక్తి- కనిగిరి

కనిగిరి మండలం ఎన్. గొల్లపల్లి ఎస్‌సి కాలనీకి చెందిన టిడిపి గ్రామ నాయకుడు ఇంటూరి అదాము అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని టిడిపి నాయకులు మంగళవారం సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేశారు. నివాళు లర్పించిన వారిలో టిడిపి మండల కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు, గొల్లపల్లి మాజీ సర్పంచి మితికుల శ్రీనివాసులు, నాయకులు కొండయ్య, ఆదాము, ఇంటూరు బాబు, కొంగలేటి సూర్యనారాయణ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి,

నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

తిరుపతయ్య, కొండయ్య, ఏసేపు, యోహాను, పెరికే సుధాకర్. నాసర్ వలి పాల్గొన్నారు.

కోటపాటి వెంకటేశ్వర్లును పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే అన్నా

వెంకటేశ్వర్లుకు మాజీ ఎమ్మెల్యే అన్నా పరామర్శ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

హైదరాబాద్ మధీనాగూడలోని శ్రీకర్ హాస్పిటల్‌లో వైసిపి మండల సోషల్ మీడియా కన్వీనర్ కోటపాటి బ్రహ్మరెడ్డి తండ్రి కోటపాటి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వైసిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి అన్నా వెంకటరాంబాబు, ఆయన తనయుడు అన్నా కష్ణచైతన్య మంగళవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. వెంకటేశ్వర్లు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

యువతకు శిక్షణ

ప్రజాశక్తి-దర్శి

ప్రస్తుతం వ్యవసాయంలో అధునాతన పద్ధతుల్లో పంటలు పండించే వారి సంఖ్య పెరుగుతుందని కషివిజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఉపాధి అవకాశాలు సాంప్రదాయ రంగాలకు మాత్రమే పరిమితం అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్ వి.భగవాన్‌దాస్, కెవికె సైంటిస్ట్ డాక్టర్ టి. మానస, బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధి జగదీష్, కెకె కంప్యూటర్స్ డైరెక్టర్ ఎం.అశోక్, డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్ నాగమణి, యువకులు పాల్గొన్నారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మార్కాపురం జిల్లా ఏర్పాటుకు ఆమోదించిన సందర్భంగా మండల పరిధిలోని బసవాపురంలో టిడిపి నాయకులు సిఎం చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మోరబోయిన బాబూరావు, నాయకులు కుందూరు కాశిరెడ్డి, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, భాషాపతి నాయుడు, భీమారెడ్డి, కనకం నరసింహారావు, కాటం రాజు, శ్రీకాంత్‌రెడ్డి, అంజిరెడ్డి, గురవయ్య, అంకాల రోశయ్య, శ్రీనివాస్, పెద్దన్న,రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇసి మెంబర్లకు శిక్షణ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

ఇందిరాక్రాంతి పథకం కార్యాలయంలో ఇసి మెంబర్లకు విజన్ బిల్డింగ్ మోడల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ పై మంగళవారం శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ యాంకర్ పర్సన్ ఎపిఎం రమేష్ మాట్లాడుతూ యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం బి.సుధాకర్‌రావు, సీసీలు పి.సాయిలు, జి.రమేష్ ,అకౌంటెంట్లు నాగమణి, అరుణ, మండల సమైక్య అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, కోశాధికారి సరళమ్మ, ఇసి మెంబర్లు పాల్గొన్నారు.

పిన్నికను కలిసిన ఏడుకొండలు

ప్రజాశక్తి-టంగుటూరు

వైసిపి జిల్లా రజక సాధికారిక అధ్యక్షుడిగా ఉప్పలపాటి ఏడుకొండలు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఏడుకొండలు వైసిపి జరుగుమల్లి మండల అధ్యక్షుడు పిన్నిక శ్రీనివాసరావును మర్యాదపూర్వంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నరేష్, శివ సాయి, సాంబశివరావు, చందు పాల్గొన్నారు.

చప్టాను పరిశీలిస్తున్న అధికారులు నాయకులు.

నూతన చప్టాను నిర్మించాలి

ప్రజాశక్తి-పాపామూరు.

మోపాడు రిజర్వాయర్ మెయిన్ కెనాల్ పై ఉన్న చప్టా శిధిలావస్థకు చేరింది. దాన్ని తొలగించి దాని స్థానంలో నూతన చప్టా నిర్మించాలని మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య, ఎఎంసి వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు కోరారు. శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తూర్పు కట్ట క్రిందపల్లి గ్రామంలో మోపాడు రిజర్వాయర్ మెయిన్ కెనాల్‌పై ఉన్న ఈ బ్రిడ్జిని బ్రిటీష్ కాలంలో నిర్మించినట్లు తెలిపారు. ప్రస్తుతం రోడ్డు క్రాసింగ్ కల్వర్టు పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు కట్టకిందపల్లి టిడిపి గ్రామ కమిటీ, కెఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ పత్రాలు అందజేత

ప్రజాశక్తి చీమకుర్తి

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన సంతకాల ప్రతులను రాష్ట్ర మాజీమెరుగు నాగార్జునకు అందజేశారు. ఒంగోలులో మంగళవారం నిర్వహించిన వైసిపి సమన్వయ సమావేశంలో వైసిపి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తెల్ల మేకల గాంధీ ఆధ్వర్యంలో కార్యదర్శి సోమ శేషాద్రి, చేనేత విభాగం అధ్యక్షులు దొంతు సుబ్బారాయుడు, వైసిపి నాయకులు శీలం శ్రీనివాసరావు నాగార్జునకు అందజేశారు. ఈ సందర్భంగా మేరుగు నాగార్జున మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు సేకరించిన వైసిపి నాయకులను అభినందించారు. ఈ కార్య్శరమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సిఐటియు మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిహెచ్ మణిలాల్

ప్రజాశక్తి - రేపల్లె

సిఐటియు 18వ అఖిలభారత మహాసభలు 2025 డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4వరకు విశాఖపట్నంలో జరుగుతున్నట్లు సిఐటియు జిల్లా కోశాధికారి సిహెచ్ మణిలాల్ తెలిపారు. మహాసభల పోస్టర్‌ను ఆయన మంగళవారం ఆవిష్కరించారు. మహాసభలకు దేశవ్యాప్తంగా 2 వేలు మంది ప్రతినిధులు, 10 దేశాలు నుంచి కార్మిక సంఘాలు నాయకులు హాజరు కానున్నట్లు తెలిపారు. జనవరి 4న లక్షల మంది కార్మికులతో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 27 నుంచి జనవరి 2 వరకు సాంస్క ృతిక ఉత్సవాలు జరగనున్నాయని తెలిపారు. ఉత్సవాలకు సినీ నటులు ప్రకాష్‌రాజ్, సుద్దాల అశోక్ తేజ్, సింగర్ మంగ్లీ మరి కొంత మంది హాజరు కానున్నారని తెలిపారు. కార్మికులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, స్కీమ్ వర్కర్లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. లేబర్ కోడ్లు రద్దు కోసం, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలనీ, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలనీ, స్కీం వర్కర్లను, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, డైలీవేజ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలనీ, బిల్డింగ్ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలనీ, హమాలీ, ఆటో, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ అసంఘటిత రంగ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. విద్యా, వైద్యం ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని అన్నారు. పెన్షన్ నెలకు రూ.9 వేలు ఇవ్వాలని అన్నారు. సిఐటియు నాయకులు కె ఝాన్సీ, కె రత్నకుమారి, డి అగస్టీన్, కె చిట్టిబాబు, యు రామకృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

బల్లికురవ : ఈనెల 31 నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం విస్త ృతంగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని గుంటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా డే సందర్భంగా ఆశా కార్యకర్తలతో మహాసభల వాల్ పోస్టర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. సిఐటియు ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి సారి తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రలో జాతీయ స్థాయి మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉక్కునగరం విశాఖపట్నంలో మహాసభలు నిర్వహించడంలో ఓ ప్రత్యేకత సంతరించుకుందని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో విశాఖ ఉక్కును పోరాడి సాధించుకున్న ఆంధ్రులు ఈరోజు విశాఖ ఉక్కుని ప్రవేట్ పరం చేయటానికి గత వైసిపి, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సహాయ పాడుతున్నాయని అన్నారు. వేలాది మంది కార్మికులను వీధులు పాలు చేసే విధానం కొనసాగిస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ బిల్లు తీసుకొచ్చి కార్మికుల గొంతు నొక్కే విధంగా కార్మిక చట్టాలు రద్దు చేసిందని, కార్మికులను బానిసలుగా భావించే విధంగా పెట్టుబడుదారులకు లాభాలు చేకూర్చేందుకు ఈ విధానాలు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుందని ఆరోపించారు. విధానాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. కార్మికులు, రైతులు, ప్రజానీకం ఈ మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ గుంటుపల్లి పిఎస్‌సి నాయకులు జి వరలక్ష్మి, బి శివలీల, షేక్ అల్లాభి, మరియకుమారి, భారతి, గోపికారాణి, నాగమల్లి శ్రీ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న తంగాల వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న డిడి స్మిత్

వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల్లో ఫ్రెషర్స్ డే ఉత్సవాన్ని ద్వితీయ సంవత్సర విద్యార్థుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవానికి హాజరైన అసోసియేట్ డీన్ డిడి స్మిత్ మాట్లాడుతూ తొలిసారిగా వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల్లో అడుగు పెట్టిన విద్యార్థులకు రానున్న నాలుగేళ్లలో ఉత్తమ ఫలితాలు సాధించి వ్యవసాయంలో అన్నదాతలకు సాంకేతిక పరమైన సేవలు అందించాలని అన్నారు. కార్యక్రమంలో జి రవిబాబు, కెవిఎస్ రామిరెడ్డి, బి శ్రీనివాసులరెడ్డి, కె కృపావతి, డి విజయ్ కుమార్, బి రాజు, కిరణ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీగౌతమి డైరెక్టర్ ఎం వెంకటేశ్వర్లు (ఎంవి)

సైబర్ నేరాల నుండి రక్షణ

ప్రజాశక్తి - చీరాల

సమాజంలో సైబర్ నేరాల విపరీతంగా పెరిగిపోతున్నాయని, వాటి బారిన పడకుండా ఉండాలంటే జాగ్రత్తలు పాటిస్తూ వ్యక్తి గత సమాచారం, ఓటీపీ వంటివి అపరిచితులకు చెప్పకుండా జాగ్రత్తలు పాటిస్తే మోసపోకుండా ఉండవచ్చని శ్రీ గౌతమి కళాశాల కరస్పాండెంట్ ఎం వెంకటేశ్వర్లు (ఎంవి) అన్నారు. డిజిటల్ భద్రత ప్రాధాన్యాన్ని విద్యార్థులకు చేరవేయాలనే ఉద్దేశంతో శ్రీ గౌతమి డిగ్రీ కాలేజీలో సైబర్ సెక్యూరిటీ అవగాహన తరగతులు మంగళవారం నిర్వహించారు. లావణ్య ఐటీ అకాడమీకి చెందిన ఎథికల్ హ్యాకర్ మల్లికార్జున్ రాహుల్ విద్యార్థులకు వివరించారు. పెరుగుతున్న సైబర్ మోసాల పద్ధతులు, వాటి నివారణ చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఓటీపీ, యుపిఐ మోసాలు, ఫిషింగ్ లింకులు, నకిలీ అప్లికేషన్లు, వెబ్‌సైట్లు, సోషల్ మీడియా హ్యాకింగ్, డేటా ప్రైవసీ, పాస్‌వర్డ్ సెక్యూరిటీ, సురక్షితమైన ఆన్‌లైన్ లావాదేవీలపై ఉదాహరణలతో వివరించారు. విద్యార్థులు నేర్చుకున్న జ్ఞానాన్ని ఆచరణలో పెట్టాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ వరప్రసాద్, కళాశాల డైరెక్టర్ వడ్లమూడి శ్రీనివాసరావు మాట్లాడుతు విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఇలాంటి అవగాహన ఎంతో ముఖ్యమని అన్నారు.

చెరువు నీటిని క్లోరినేషన్ చేస్తున్న సిబ్బంది

ఉప్పుటూరు చెరువులో క్లోరినేషన్

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని ఉప్పుటూరు చెరువు వీటిని క్లోరినేషన్ చేశారు. పంచాయతీ సిబ్బంది క్లోరినేషన్ చేపట్టారు. గ్రామంలోని మంచినీటి చెరువు తుఫాను కారణంగా వచ్చిన వరదల అనంతరం నీరు ఆకుపచ్చ రంగులోకి మారి, కలుషితమైన నేపథ్యంలో అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున మంగళవారం ఉదయం చెరువులో బ్లీచింగ్ పౌడర్ చల్లి క్లోరినేషన్ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ హెూమియెూ వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్, పంచాయతీ సిబ్బంది పోతురాజు, శ్రీను పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - రేపల్లె

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించి, వేతనాలు పెంచాలని ఎపి అంగనవాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ డిమాండ్ చేశారు. డిసెంబర్ 12న కలెక్టరేట్ వద్ద ధర్నా తెలియజేస్తూ సిడిపిఒ సుచిత్రకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంపుదల పట్ల స్పందించక పోవడంతో ఆందోళన చేయాల్సిన పరిస్థితికి నెట్టబడ్డామని అన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, అర్హులైన హెల్పర్లకు పదోన్నతులు ఇవ్వాలని, నిర్దిష్టమైన మార్గదర్శకాలు రూపొందించి అమలు చెయ్యాలని కోరారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. అన్ని యాప్‌లు కలిపి ఒక యాప్‌గా మార్చాలని అన్నారు. సెంటర్ నిర్వహణకు 5జి ఫోన్లు ఇవ్వాలని అన్నారు. ఎస్ఆర్ఎస్ రద్దు చేయాలని, గ్రాట్యూటీ అమలుకు మార్గదర్శకాలు రూపొందించాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్‌లు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలని డిమాండు చేశారు. లబ్దిదారులకు ఆయిల్, కంది పప్పు పరిమాణం, మెనూచార్జీలు పెంచాలని కోరారు. ఉచితంగా గ్యాస్ సరఫరాచెయ్యాలని, ప్రీ స్కూల్ బలోపేతం చేయాలని, ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయాలని అన్నారు. ఐదేళ్లలోపు పిల్లలందరూ అంగన్వాడీ సెంటర్లో ఉండేవిధంగా జిఒ ఇవ్వాలని, ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలనే డిమాండ్స్ సాధన కోసం ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రేపల్లె ప్రాజెక్ట్ అధ్యక్షురాలు కె రత్నకుమారి, గౌరవాధ్యక్షులు సిహెచ్ మణిలాల్ పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న అంగనవాడీ కార్యకర్తలు

ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

తుపాన్లు, వర్షాలు అన్నదాతలను ముంచేస్తే ప్రక ృతి వైపరీత్యాలకు మించి రైతన్నలను దళారీ వ్యవస్థ దగా చేస్తోందని వైసీపీ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు అన్నారు. మండలంలోని వరి పంట పొలాల రైతులను కలిశారు. ఆర్బీకేలో రైతు ధాన్యం శాంపిళ్లు 17 శాతంలోపు తేమ చూపిస్తుంటే అదే ధాన్యం మిల్లుకు చేరేసరికి 21శాతం, 22 శాతానికి పెరిగిపోతోందని అన్నారు. ఫలితంగా ఒక్కో పాయింటుకు కేజీలకు కేజీలు చొప్పున ధాన్యాన్ని కోత వేస్తున్నప్పటికి ప్రభుత్వం కనీసం పట్టించుకోవట్లేదని అన్నారు. పంట కోసి రోజుల తరబడి ఆరబెట్టినా తేమ శాతం తగ్గలేదని, దళారీల వ్యవస్థ కుంటి సాకులు చెబుతూ రైతులను నిలువు దోపిడీకి గురిచేస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో పని చేయాల్సిన కొనుగోలు కేంద్రాలు ఎక్కడికక్కడ కూటమి నాయకుల కనుసైగల్లో చిక్కుకున్నాయని అన్నారు. ఫలితంగా ధాన్యం అమ్ము కునేందుకు రైతులు నానా అవస్థలు పడాల్సిన దుస్థితి నెలకొందని గ్రహ వ్యక్తం చేశారు. దళారీని దాటుకుని వెళ్లే పరిస్థితి లేక పోవడంతో రైతులు మౌనంగా కుమిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాకరాకు 40 బస్తాలు పండించే రైతుకు సకాలంలో యూరియా అంధక, తుఫాను వర్షాల వలన దిగుబడి 27 నుండి 30 బస్తాలకు తగ్గడంతో రైతు నష్టపోయారని అన్నారు. కాబట్టి దళారీ వ్యవస్థను అరికట్టి రైతుకు గిట్టుబాటు ధర అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట వైసిపి మండల కన్వీనర్ పడమటి శ్రీనివాసరావు, సయ్యద్ సిరాజుద్దీన్, తలకోల యలమంద, జల్లి జోషీకాంత్, యన్నం సురేష్, కౌతరపు ప్రసాద్, వేల్పూరి నాగేశ్వరరావు, రవి, జయకృష్ణ, సుమంత్ ఉన్నారు.

వరి పంటలు పరిశీలిస్తున్న అశోక్ బాబు

ఖోఖో అసోసియేషన్ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - పంగులూరు

ఎపి ఖో ఖో అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు మేకల సీతారామరెడ్డి మంగళవారం తెలిపారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణా జిల్లాకు చెందిన ఎంవిఎస్ఎస్ ప్రసాద్, కార్యదర్శిగా కరిచేటి హనుమంతరావు ఎన్నికయ్యారని తెలిపారు. ఖో ఖో అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో ఈనెల 7న ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికలో ఉమ్మడి ప్రకాశం జిల్లా మైనంపాడుకు చెందిన కె హనుమంతరావు రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని చెప్పారు. ఇప్పటివరకు హనుమంతరావు జిల్లా ఖో ఖో అసోసియేషన్ కోశాధికారిగా పని చేశారు. కోశాధికారిగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన సాధు శ్రీనివాసరావు ఎన్నికయ్యారని అన్నారు. హనుమంతరావుకు అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ బాచిన చెంచు గరటయ్య అభినందనలు తెలిపారు.

ఎంవిఎస్ఎస్ ప్రసాద్

కె హనుమంతరావు

చెక్కు అందజేస్తున్న అనగాని శివప్రసాద్

కార్యకర్తలకు అండగా బీమా పథకం

ప్రజాశక్తి - నగరం

మండలంలోని ఈదుపల్లిలో తెలుగుదేశం కుటుంబ సభ్యురాలు పాలెం శివ ప్రమాదం వల్ల మృతి చెందారు. ఆ కుటుంబ సభ్యులకు అండగా మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆమెకు టిడిపి భీమా నుండి రూ.5లక్షలు భీమా సహాయం అందించేందుకు కృషి చేసారు. మంగళవారం ఆ చెక్కును ఆమె భర్త పాలెం నాగేశ్వరరావుకు మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మంత్రి లోకేష్ సారధ్యంలో కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి కార్యకర్తలకు బరోసాగా నిలుస్తున్నట్లు తెలిపారు. ఎవ్వరూ అధైర్య పడాల్సిన పనిలేదని అన్నారు. కార్యక్రమంలో ఈదుపల్లి తెలుగుదేశం నాయకుడు ఆళ్ల పూర్ణచంద్రరావు పాల్గొన్నారు

కౌలు రైతులకు విరివిగా రుణాలివ్వాలి

- జీవనోపాధుల వృద్ధికి బ్యాంకర్లు రుణాలివ్వాలి..
- కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఉత్పత్తి రంగాల వైపు బ్యాంకర్లు దృష్టి సారించాలని, జీవనోపాధుల వృద్ధికి అధిక రుణాలు ఇవ్వాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదేశించారు. జిల్లాస్థాయి బ్యాంకర్ల కమిటీ సమీక్ష సమావేశం కమిటీ ఛైర్మన్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. కౌలు రైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 8 వేల మంది కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు ఇవ్వాలని లక్ష్యం కాగా, నేటికి 2,254 కార్డులు జారీపై ఆరా తీశారు. కౌలు రైతులకు రూ.వంద కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యం నిర్దేశించుకుంటే కేవలం రూ.13.62 కోట్లు విడుదల చేయడమేమిటని బ్యాంకర్లను ప్రశ్నించారు. వ్యవసాయ రంగం అధికంగా ఉన్న జిల్లాలో ఇలా ఉండరాదని, కౌలు రైతులకు కార్డులు రుణ సదుపాయం కల్పించాలన్నారు. మత్స్యకారులకు 2,378 కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వాలని లక్ష్యం కాగా, 7,228 కార్డులు ఇచ్చినప్పుడు కౌలు రైతులకు ఎందుకు ఇవ్వలేకపోతున్నారని నిలదీశారు. ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

పొదుపు మహిళల్లో ఆర్థిక స్వేచ్ఛ సాధించేలా స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు అధిక ప్రోత్సాహం ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. ఆర్థిక అభివృద్ధి ద్వారానే మహిళలు స్వేచ్ఛగా జీవించడం సాధ్యమని కలెక్టర్ అన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

మహిళలు ఆత్మస్థైర్యంతో ఎదిగే అవకాశాలు బ్యాంకర్లు కల్పించాలన్నారు. సూక్ష్మ, మధ్య, చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పొదుపు మహిళలకు విధిగా రుణాలిస్తే జీవనోపాధులు పెరుగుతాయని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో పొదుపు మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబాలు స్థిరమైన ఉపాధిని పొందుతాయన్నారు. బ్యాంకర్లు మానవతా దృక్పథంతో పనిచేయాలని సూచించారు. యూనిట్ల స్థాపనకు ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్.బి.ఐ ఎల్డిఓ అభిషేక్, ఎల్ డి ఎం శివకృష్ణ, నాబార్డ్ డీడీఎం రవికుమార్, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ మధురి, వివిధ జాతీయ బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

కొప్పోలులో డ్రైనేజీని అభివృద్ధి చేయాలి

సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కొప్పోలు ప్రాంతం ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలను పట్టించుకోకుండా నగరపాలక సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఒంగోలు నగర కమిటీ తీవ్రంగా విమర్శించింది. మంగళవారం నాడు కొప్పోలులో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆ పార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9, 10 డివిజన్ల పరిధిలోని కొప్పోలు ప్రాంతంలో మురుగుకాలువలు పూర్తిగా మూసుకుపోవడం, మురుగు నీరు, వ్యర్థాలు రోడ్లపై చేరి ఆ ప్రాంతంలో దుర్గంధంతో పాటు, దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యాన్ని కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు. కటిక పేదలు నివసించే ప్రాంతాల పట్ల నగరపాలక సంస్థ పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలువలు పూడికతో నిండిపోవడం, దోమల వ్యాప్తి చెందడం వల్ల జ్వరం, దగ్గు, జలుబు వంటి వ్యాధులు విస్తరిస్తున్నాయని, అనేక మంది ఆసుపత్రులపాలవుతున్నట్లు తెలిపారు. వాణిజ్య ప్రాంతాలు, ధనవంతులు నివసించే కాలనీలు రోజూ శుభ్రపరుస్తూ, పేదల కాలనీలలో నెలలో ఒకసారి పారిశుధ్య పనులు చేపట్టి మమ అని చేతులు దులుపుకుంటున్నట్లు విమర్శించారు. మురుగు నీరుపారుదల కోసం తగిన ప్రణాళిక లేకపోవడం నగరపాలక సంస్థ వైఫల్యమని ఆయన ఆరోపించారు. తక్షణమే కొప్పోలు ప్రాంతంలో మురుగు కాలువలు శుభ్రం చేసి పూడికను తొలగించాలని, దోమల మందు చల్లాలని, మురుగు ప్రవాహం సజావుగా వెళ్లే విధంగా శాశ్వత పద్ధతిన కార్మికులను నియమించి రోజువారీ పారిశుధ్య పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన సంస్థే ప్రజలను అనారోగ్యానికి గురిచేస్తోందని మండిపడిన సిపిఎం నాయకులు, వెంటనే చర్యలు చేపట్టకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాలను చేపడతామని హెచ్చరించారు.

ఎయిడెడ్ పాఠశాలల పట్ల వివక్ష తగదు

ఏపీ టీచర్స్ గిల్డ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాలలను రెండోశ్రేణి స్థాయిలో చూసే దుస్థితి ఇంకనూ కొనసాగడం తీవ్ర వివక్షతకు దారి తీస్తుందని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా నాయకులు విమర్శించారు. ఆ మేరకు మంగళవారం నాడు జిల్లా అధ్యక్షుడు కె. వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. మెటీరియల్ లేకుండా ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమెరసీ(ఎఫ్ఎల్ఎన్) 75 రోజుల కార్యక్రమం జరపమనడం ఉపాధ్యాయులను, పేద విద్యార్థులను అవమానించే చర్యే అని వారు ఆరోపించారు. ఎఫ్ఎల్ఎన్, తరల్ కిట్లు, స్పోర్ట్స్ మెటీరియల్, బోధన పరికరాల కోసం సర్వశిక్ష అభియాన్ అధికారులను ఎన్నిసార్లు సంప్రదించినప్పటికీ ఏ ఒక్క మెటీరియల్ కూడా ఎయిడెడ్ పాఠశాలలకు అందజేయక పోవడం వివక్ష పూరిత చర్యగా విమర్శించారు. మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించాలని ఆదేశించిన పాఠశాల విద్యాశాఖ కేవలం ప్రభుత్వరంగ పాఠశాలలకు మాత్రమే కార్యక్రమ నిర్వహణ నిధులు కేటాయించి, ఎయిడెడ్ పాఠశాలలకు పైసా నిధులు మంజూరు చేయకపోవడం పాఠశాల్ని సమస్యల బారిన పడేసింది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పనిచేస్తున్న 80 ప్రాథమిక, 22 ప్రాథమికోన్నత ఎయిడెడ్ పాఠశాలల్లో 1-5 తరగతుల్లో చదువుతున్న వేలాది పేద విద్యార్థులు మౌలిక పాఠ్య సాధనాల కోసం ఎదురు చూస్తున్నప్పటికీ ఎస్ఎస్ఏ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఒక్క మెటీరియల్ కూడా రాలేదని వారు తెలిపారు. ఈ వివక్ష కారణంగా ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులు నష్టపోతున్నారని, వెంటనే ఎఫ్ఎల్ఎన్,తరల్ కిట్లు, స్పోర్ట్స్ మెటీరియల్‌ను పంపిణీ చేసి, పెండింగ్‌లో ఉన్న మెగా పేరెంట్ మీటింగ్ నిధులను విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

17న శాసనసభ అంచనాల కమిటీ రాక

కలెక్టర్ రాజాబాబు వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ ఈ నెల 17న జిల్లాలో పర్యటించనున్నట్లు కలెక్టర్ పి రాజాబాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16న సాయంత్రం 6 గంటలకు నెల్లూరు నుండి రోడ్డు మార్గాన బయలుదేరి రాత్రికి ఒంగోలు చేరుకుని ప్రభుత్వ అతిథి గృహంలో రాత్రి బస చేస్తారన్నారు. 17 ఉదయం 10 గంటలకు ఒంగోలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమావేశమై 2019-20, 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల బడ్జెట్ అంచనాలపై సమీక్షిస్తారన్నారు. అనంతరం గుంటూరుకు బయలుదేరి వెళతారని కలెక్టర్ తెలిపారు.

హింస రహిత సమాజాన్ని నిర్మించాలి

మహిళాభ్యుదయ సమితి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

బాలికలపై హింసను నిరోధిస్తూ, మహిళల్లో ఆత్మవిశ్వాసం-ఆత్మగౌరవాన్ని పెంపొందించే స్ఫూర్తితో మంగళవారం ప్రపంచ ఆరెంజ్ డే కార్యక్రమాన్ని శక్తి సదన్‌లో ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయ సమితి నిర్వహించింది. యువతులపై అత్యాచారాలకు వ్యతిరేక దినంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో మహిళలంతా ఆరెంజ్ రిబ్బన్లు ధరించి, హింస రహిత సమాజ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర అధ్యక్షురాలు తేళ్ల అరుణ మాట్లాడుతూ నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకూ బాలికలపై హింస వ్యతిరేక పక్షంగా ఐక్యరాజ్యసమితి ఇచ్చిన పిలుపును పురస్కరించుకొని ఆరెంజ్ డేను జరుపుతున్నామన్నారు. ఆరెంజ్ రంగు శాంతి, సృజనాత్మకత, ఆశలకు ప్రతీకగా తెలిపారు. బాలికలపై దాడులు, అత్యాచారాలు నిరోధించే శాంతియుత ప్రపంచాన్ని నిర్మించాలనే సంకల్పమే ఈ ఉద్యమం లక్ష్యం అని వివరించారు. మాజీ ఎంపిపీ నాళం నరసమ్మ మాట్లాడుతూ స్త్రీలు తమ ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలంటే ముందుగా చైతన్యం పెంపొందించుకోవాలన్నారు. హక్కులపై అవగాహన పెరిగితేనే దాడులను ఎదుర్కొనే శక్తి వస్తుందని అన్నారు. సమితి కోశాధికారి బీరం అరుణ మాట్లాడుతూ యువతులు అన్ని విషయాల్లో ధైర్యంగా ముందడుగు వేయాలిఅని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శక్తి సదన్ సిబ్బంది సిహెచ్ కనకదుర్గ, గుంటూరు శ్రీదేవి, పి. నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాలికల హాస్టళ్లలో డిఆర్ఓ తనిఖీ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదేశాల మేరకు ఒంగోలు జేడీ పరివర్తన భవనంలోని ప్రభుత్వ సాంఘిక కళాశాల బాలికల వసతిగృహాలు 2, 3 ను జిల్లా రెవెన్యూ అధికారి చినఓబులేసు మంగళవారం రాత్రి తనిఖీ చేశారు. వంటగది, తాగునీటి సౌకర్యాలు, మరుగుదొడ్లు, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. హాస్టల్‌లో ఉన్న విద్యార్థులతో మాట్లాడి మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా, వైద్య పరీక్షలు జరుగుతున్నాయా వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వసతులు బాగున్నాయని, ప్రతి నెలా వైద్యులు వచ్చి పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. డి.ఆర్.ఓ ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించరాదని హాస్టల్ సిబ్బందికి ఆయన సూచించారు. వసతులు, భోజనం, పరిశుభ్రత పట్ల సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలో సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మీనాయక్, వార్డెన్లు శిరీష, శీలత తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తాటికొండ రాజేష్- కావ్య దంపతుల వివాహ వార్షికోత్సవ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయం నందు కేక్ కట్ చేసి పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల ద్వారా తమ పుట్టినరోజులను, పెళ్లి రోజులను జరుపుకుంటే ఇంకొకరికి మేలు చేసినవారు అవుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివం నిత్య అన్నదాన వాహనం ద్వారా నగరంలోని అనాథలు, పేదలకు 300 మంది పైగా పౌష్టిక ఆహారంతో కూడిన భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం మారెళ్ళ సుబ్బారావు రాజేశ్వరి దంపతుల ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో మోటుపల్లి వెంకటేశ్వర్లు (చౌదరి) నైనాల వేణుగోపాల్ మార్పూరి రవి, సతీష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న మారెళ్ల

ముగిసిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్

18 టీమ్‌లకు ఆతిథ్యం ఇచ్చిన 'క్విస్'

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్, అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) జాతీయ స్థాయిలో నిర్వహించిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ - 2025 గ్రాండ్ ఫినాలె మంగళవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఆతిథ్యం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కళాశాల రామానుజన్ సెమినార్ హాల్ లో మంగళవారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. రెండు రోజుల పాటు 18 టీమ్ లకు చెందిన 126 మంది విద్యార్థులు ప్రాబ్లమ్ స్టేట్ మెంట్లకు కనుక్కున్న పరిష్కారాలను జ్యూరి మెంబర్లు ఎవాల్యుయేట్ చేసి ఒక్కో ప్రాబ్లమ్ స్టేమ్ మెంట్ లో ఒక్కొక్కరిని విజేతగా ప్రకటించారు. మెడ్, హెల్త్, బయోటెక్, స్టూడెంట్ ఇన్నోవేషన్ అన్ మిస్ లీనియస్, ఎనర్జీ రెన్యూవల్ అండ్ కన్జర్వేటివ్ సిస్టమ్, సస్టైనబులిటీ స్టేట్ మెంట్ల లో ఒక్కొక్కరికి బహుమతి రాగా.. ఇండియన్ హెరిటేజ్ అండ్ కల్చర్ విభాగంలో మాత్రం రెండు టీమ్ లు బహుమతులను గెలుచుకున్నాయి. హ్యాకథాన్ లో గెలుపొందిన జట్లకి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ డీవీఆర్ మూర్తి ఒక్కో టీమ్ కి రూ.1.50. లక్షల నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా గెలుపొందిన జట్టులోని విద్యార్థులకు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీకి సంబంధించి ప్రత్యేక వీడియోను ప్రదర్శించారు. అనంతరం కొంతమంది విద్యార్థులకు కేంద్రమంత్రి ముచ్చటించారు. కార్యక్రమంలో ఏఐసీటీఈ తరపున నోడల్ ఇంఛార్జ్ డాక్టర్ శృతి భార్గవ చౌబే, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, డీఏఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, కన్వీనర్ డాక్టర్ బుజ్జిబాబు, కో - కన్వీనర్ డాక్టర్ కేవీఎ భార్గవ్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

36 గంటల పాటు సాగిన పోటీ..

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ జాతీయస్థాయిలో 60 నోడల్ సెంటర్లలో జరుగుతుండగా వాటిల్లో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఒకటి. సాఫ్ట్ వేర్ ఎడిషన్ కి సంబంధించి మొత్తం 36 గంటల పాటు పోటీలు నిర్విరామంగా కొనసాగాయి. నాలుగు ప్రాబ్లమ్ స్టేట్ మెంట్లపై విద్యార్థులు పరిష్కారాలు కనుగొన్నారు.

హ్యాకథాన్‌లో విజేతల వివరాలు...

రిచ్ కల్చర్ హెరిటేజ్ అండ్ ట్రెడిషన్స్ - శ్రీ కృష్ణ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్, నేతాజి సుభాష్ యూనివర్సిటీ అండ్ టెక్నాలజీ జట్లు, మెడ్, బయో, ఎడ్యు టెక్- లక్ష్మీ నారాయణ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ భోపాల్ జట్టు, మిస్ లీనియస్ - శ్రీ సాయిరామ్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రెన్యూవబుల్ ఎనర్జీ - మహావీర్ యూనివర్సిటీ.

ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించాలి

మాట్లాడుతున్న పంగులూరు ఎఒ సుబ్బారెడ్డి

ప్రజాశక్తి -పంగులూరు

అధునాతన వ్యవసాయ పద్ధతులు ఉపయోగించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందే విధానాన్ని ప్రతి రైతు అలవాటు చేసుకోవాలని ఎఒ సుబ్బారెడ్డి కోరారు. మండలంలోని అరికట్లవారిపాలెం, ముప్పవరం గ్రామాల్లో పొలం పిలుస్తుంది నిర్వహించారు. ప్రక ృతి వ్యవసాయాన్ని అవలంబించడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. నల్లబర్లి పొగాకు సాగును నిషేధించినట్లు తెలిపారు. సమావేశంలో వ్యవసాయ సహాయకులు గోపి కిరణ్ పాల్గొన్నారు.

అద్దంకి : శనగ పంటలో బెట్ట నివారణ చర్యలు తీసుకోవాలని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. మండలంలోని బొమ్మనంపాడు, జార్లపాలెం గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శనగలో 30 నుండి 40 రోజుల మధ్య స్ప్రిక్లర్ల ద్వారా తడి అందిస్తే మంచిదని సూచించారు. కార్యక్రమంలో నాగులపాడు సొసైటీ అధ్యక్షుడు ఏనుగంటి వెంకట్రామయ్య, ఎఒ కోటేశ్వరరావు, విఎఎ దినేష్ సాయి, షేక్ మహబూబ్ సుభాని, ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు పాల్గొన్నారు.

ఇంకొల్లు : రైతులు ఆహార పంటలపై దృష్టి సారించాలని ఎఒ మేరెమ్మ రైతులకు సూచించారు. మండలంలోని నాగండ్ల, సుదివారిపాలెంలో రైతులు ఎక్కువగా మినుము, కంది, పెసర వంటి డిమాండ్ ఉన్న ఆహార పంటలపై దృష్టి సారించాలని తెలిపారు. ఎవరు పొగాకు వేయవద్దని చెప్పారు. నల్లబర్లి పొగాకు సాగు చేస్తే చట్ట రిత్య చర్యలు చేపడతామని తెలిపారు.

యద్దనపూడి : మండలంలోని చిమటావారిపాలెం, వింజనంపాడు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఎఒ కుమారి మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరు నల్లబర్లీ పొగాకు సాగు చేయవద్దని చెప్పారు. ప్రత్యామ్నాయంగా శనగ, జొన్న, మొక్కజొన్న, కుసుమ మొదలైన పంటలు సాగుచేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో విఎఎ జిలానీ పాల్గొన్నారు,

ముండ్లమూరు : మండలంలోని కెల్లంపల్లి, పసుపుగల్లు గ్రామాల్లో పొలం పిలుస్తుంది నిర్వహించారు. ఎఒ తిరుమలరావు మాట్లాడారు. పసుపుగల్లు సొసైటీ ఆధ్వర్యంలో కెల్లంపల్లి, పసుపుగల్లు రైతు సేవ కేంద్రాల్లో వరి ధాన్యాల కొనుగోలు కేంద్రం ద్వారా రైతులు వరి ధాన్యం అమ్ముకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒ కీర్తి, విఎఎ విజయ నిర్మల, వీరాంజనేయులు, గ్రామ ఉద్యాన వన సహాయకులు సువర్చల, ఆత్మా బిటిఎం శేషయ్య, ఎటిఎం రామిరెడ్డి పాల్గొన్నారు.

చీరాల : మొక్కజొన్న పంటపై కాండం తొలుచు పురుగు ఉధ ృతి నివారణకు ట్రైకోగ్రామా కార్డులు, అవసరమైతే కార్బోఫురాన్ వినియోగించాలని ఎఒ నిర్మలాదేవి అన్నారు. మండలంలోని పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

రేపల్లె : రైతులను ఆదుకునేందుకే పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎఒ ఎ మహేష్ బాబు అన్నారు. మండలంలోని అరవపల్లి, నల్లూరు గ్రామంలో పొలం పిలుస్తుంది నిర్వహించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతు తొలుత తన ఆధార్ నెంబర్ నమోదు చేయాల్సి ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో విఎఎ లక్ష్మణ సాయి, బేబీ సరోజినీ, ధాన్యం కొనుగోలు కేంద్రంలో పనిచేసే సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రేపల్లె ఎఒ ఎ మహేష్‌బాబు

27 నుంచి యోగాసన పోటీలు

ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

ప్రజాశక్తి - బాపట్ల

జాతీయ స్థాయి యోగాసన పోటీలు మండలంలోని జిల్లెళ్ళమూడిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో శ్రీ విశ్వజననీ పరిషత్ ప్రాంగణంలో రాష్ట్ర యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి యోగాసన పోటీల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాల నుండి ఎంపికైన అభ్యర్థులు ఇక్కడ జరిగే యోగా పోటీల్లో పాల్గొనేందుకు హాజరవుతారని అన్నారు. వారికి అవసరమైన వసతి ఏర్పాట్లు, పోటీలు జరిగే ప్రదేశం, సభాస్థలి వంటి ఏర్పాట్లపై ఆయన సమీక్ష చేశారు. ఈ పోటీలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పలువురు మంత్రులు, ఇతర అతిధులను ఆహ్వానించామని అన్నారు. కార్యక్రమంలో ఆంధ్ర యోగ అసోసియేషన్ అధ్యక్షులు కళ్ళం హరినాధరెడ్డి, కార్యదర్శి అల్లాడి రవికుమార్, వివేకా సర్వీస్ సొసైటీ కార్యదర్శి అంబటి మురళీకృష్ణ, ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం, శీలం శ్రీనివాసరావు, రెడ్డి నాగరాజు, డాక్టర్ సిద్ధార్థ, వీరభద్రరావు, పిన్నిబోయిన శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

యోగా ఏర్పాట్లను పరిశీలిస్తున్న నరేంద్రవర్మ

కాంప్లెక్స్ నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - ఇంకొల్లు

పంచాయితీ పరిధిలోని స్తూపం సెంటర్లో ఉన్న పంచాయతీ స్థలంలో నూతన కాంప్లెక్స్ నిర్మాణానికి ఎట్టకేలకు పనులు ప్రారంభించారు. ఈ గదుల నిర్మాణంతో పంచాయితీకి ఆదాయం రానుంది. మొత్తం ఐదు సింగిల్ షట్టర్ గదులు నిర్మాణం చేపట్టనున్నట్లు ఎంపిడిఒ జి శ్రీనివాసరావు, ఇన్చార్జి కార్యదర్శి వెంకటేశ్వర్లు తెలిపారు. అందుకు సంబంధించిన ప్లాన్ పరిశీలించారు. బేల్దారు మేస్త్రి, కాంట్రాక్టర్ మిర్చి బాజీ ఆధ్వర్యంలో రూ.30లక్షల వ్యయంతో కాంప్లెక్స్ గదులు నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో అవసరమైతే పైన మరో ఫ్లోర్ నిర్మాణానికి వీలుగా క్రింది భవనం పునాదులు, గోడల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. స్తూపం సెంటర్ ఎదురు పాత మద్రాసు రోడ్డుకు పడమట, దక్షిణం వైపు గతంలో కొన్నేళ్లుగా కబ్జాదారులు ఆక్రమించి గదుల నిర్మాణం చేపట్టి అధిక అద్దెలు పొందారు. అయితే గత వైసిపి ప్రభుత్వంలో ఆమంచి క ృష?మోహన్ ఇన్చార్జిగా ఉన్న సమయంలో ఆర్ అండ్ బి, పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో సినిమా హాల్ సెంటర్ అయ్యప్పచెరువు కట్టపై, పాత మద్రాసు రోడ్డుపై నిర్మించిన వ్యాపార దుకాణాలు తో పాటు స్తూపం సెంటర్లో కూడా అక్రమ కట్టడాలు తొలగించారు. సినిమా హాల్ సెంటర్లో కొంతవరకే అక్రమ నిర్మాణాలు పడవేశారు. కొంత మంది కోర్టును ఆశ్రయించి అప్పట్లో స్టే తెచ్చుకున్నట్లు సమాచారం. అనంతరం జరిగిన పరిణామాల్లో ఆమంచి క ృష?మోహన్‌ను ఇన్‌ఛార్జిగా తప్పించటం, ఎన్నికలు రావడంతో పాటు వైసిపి ప్రభుత్వం అధికారం కోల్పోవడంతో ఆ పనులు నిలిచిపోయాయి. అప్పటి నుంచి ప్రైవేటు వ్యక్తులు ఖాళీ స్థలాలకు వ్యాపార అద్దెలు వసూలు చేస్తూ అక్రమంగా సొమ్ము చేసుకుంటూ ఉన్నారు. ఎట్టకేలకు కొంత భాగంలో ఐదు గదులు నిర్మాణం చేపట్టటం ప్రారంభించారు. నిర్మాణం అనంతరం బహిరంగ వేలంవహిస్తే ఈ ఐదు గదులకే కనీసం రూ.80వేల నుంచి రూ.లక్ష ఆదాయం ప్రతినెల రానుంది.

కాంప్లెక్స్ నిర్మాణ స్థలం పరిశీలిస్తున్న ఎంపిడిఒ

శిక్షణ ఇస్తున్న డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ కె రవికుమార్

ఎగ్జిక్యూటివ్ సభ్యులకు శిక్షణ

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని వెలుగు కార్యాలయంలో గ్రామ సంఘాల ఎగ్జిక్యూటివ్ సభ్యులకు 4 రోజుల పాటు శిక్షణ ప్రారంభించినట్లు ఎపిఎం కె రామక ృష? తెలిపారు. డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ కె రవి కుమార్ మాట్లాడుతూ ఎన్ఆర్ఎల్ఎం సౌజన్యంతో మండలాన్ని మోడల్ మండలంగా ఎంపిక చేసినట్లు చెప్పారు. రాబోవు రోజుల్లో ప్రతి గ్రామంలో విద్య, వైద్యం, పరిశుభ్రత, వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం, ఉపాధి శిక్షణ, మౌలిక సదుపాయాల కల్పన ఉండాలని చెప్పారు. మండలంలో భాగంగా ఆదర్శ గ్రామాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఎం జి శ్రీనివాసరావు, సీసీలు విజయకుమార్, శ్రీనివాసమూర్తి, జడ్ నరసింహారావు, అకౌంటెంట్ బి ఝాన్సీ రాణి పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు

వైసిపి కార్యకర్త మృతికి సంతాపం

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక ఇందిరా కాలనీకి చెందిన వైసిపి మహిళా నాయకురాలు మురికిపూడి కోటమ్మ అనారోగ్యంతో మ ృతి చెందాగా వైసీపీ ఇంచార్జ్ గాదె మధుసూదనరెడ్డి ఆదేశాల మేరకు కోటమ్మ మ ృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రూ.5 వేల ఆర్థిక సహాయంను వైసిపి మండల కన్వీనర్ కటారి అప్పారావు అందజేశారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు జంగా వంశీ, జిల్లా సెక్రటరీ కోట శ్రీనివాసరావు, సర్పంచ్ మల్లా అంజమ్మ, శ్రీనివాసరావు, యద్దనపూడి హరిప్రసాద్, వార్డ్ సభ్యులు రవీంద్ర, యూత్ అధ్యక్షులు కంచనపల్లి రమేష్, పిడతల బుజ్జి, పేర్ని హరిబాబు, పల్లెపోగు ఆదియ్య పాల్గొన్నారు.

లారీ కింద ద్విచక్ర వాహనం

లారీ ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి - బాపట్ల

లారీ ఢీ కొనిఓ యువకుడు అక్కడికక్కడే మ ృతి చెందిన సంఘటన పట్టణంలోని చీలు రోడ్డు సెంటర్లో మహాలక్ష్మి అమ్మవారి చెట్టు వద్ద మంగళవారం చోటు చేసుకుంది. చీలు రోడ్డు సెంటర్లో రామాలయం వద్ద శివ టిఫిన్ సెంటర్ నిర్వహిస్తు జీవనం సాగిస్తున్న ఉసిరికాయల శ్రీనివాసరావు కుమారుడు శివరామక ృష? గౌడ్ (22) ఈ ప్రమాదంలో మ ృతి చెందినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనం చీలు రోడ్డు సెంటర్లో రోడ్డు దాటే క్రమంలో లారీ ఢీ కొని గాయాలపాలైన శివరామక ృష?ను స్థానికులు ఏరియా వైద్యశాలకు తరలించారు. అప్పటికే మ ృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ రాంబాబు తెలిపారు. కళ్ళ ముందే జరిగిన ప్రమాదంలో కుమారుడిని కోల్పోయిన శ్రీనివాసరావు కన్నీరు మున్నీరవుతున్నారు.

చెప్పులు గొడుగులు పంపిణీ చేస్తున్న రోటరీసభ్యులు

వృద్ధులకు చెప్పులు, గొడుగులు పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నాగులపాలెంలో నిర్వహిస్తున్న బృందావనం వృద్ధాశ్రమంలోని వ ృద్ధులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చెప్పులు, గొడుగులు, వీల్ చైర్ పంపిణీ చేశారు. ఎన్ఆర్ఐ వెలగా శ్రీరాం ప్రసాద్ 50వ పుట్టినరోజు సందర్భేగా ఆయన కుమార్తె చార్వాణి ఆర్థిక సహాయం అందించారని క్లబ్ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్ తెలిపారు. దాత వెలగా చర్వాణి గతంలో రోటరీ క్లబ్ నిర్వహించిన సేవా కార్యక్రమాలకు ఆర్థిక చేయుత అందించారని కొనియాడారు. అనంతరం వ ృద్ధులకు అన్నదానం గావించారు. కార్యక్రమంలో రోటరీ సభ్యులు నాగబైరు శ్రీనివాసరావు, కోమటి ఆంజనేయులు, పంబి సదానందరెడ్డి, కెఎస్ఆర్‌కె ప్రసాద్, పాబోలు ఉదయ భాస్కర్, కోట శ్రీనివాసరావు, భవనం రాజగోపాలరెడ్డి, కోడూరి సుబ్రహ్మణ్యాచారి, నాగుబడి సుబ్బారావు, ఆశ్రమ నిర్వాహకులు భవనం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎపిడి శివనారాయణ

నిర్దేశించిన లక్ష్యాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జాతీయ ఉపాధి హామీ పథకం కార్యలయాన్ని బాపట్ల ఎపిడి బి శివనారాయణ మంగళవారం సదర్శించి రికార్థులు పరిశీలించారు. మండలం 24 -25 ఆర్థిక సంవత్సరంలో కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలో వెనుకబడి ఉందని, కనుక మార్చి 31లోపు నిర్దేశించిన లక్ష్యాలు పూర్తి చేసి మొదటి స్థానాల్లోకి రావాలని ఆదేశించారు. క్షేత్ర సహాయకులతో సమన్వయం చేసుకొని కూలీలకు పని కల్పించి పని దినాలు పెంచాలని చెప్పారు. కార్యక్రమంలో ఎపిఒ ఎస్ రేణుకా, సిఒలు చిట్టిబాబు, షాలిని, టిఎ సుభాషిణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి
బుధవారం 10 డిసెంబర్ 2025

సరుకులు పంపిణీ చేస్తున్న కూటమి నాయకులు ప్రసాద్

సేవ చేయటంలోనే ఆనందం

ప్రజాశక్తి - చీరాల

సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై సేవా కార్యక్రమాలు చేయాలని, అనదులోనే నిజమైన ఆనందం ఉంటుందని కొత్తపేట కూటమి నాయకులు తన్నీరు ప్రసాద్ అన్నారు. స్థానిక టైలర్స్ కాలనీలో పేద కుటుంబాలకు బియ్యం, నూనె, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమాజ సేవలో తమ వంతు సహాయ సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. నిరు పేదలకు చేయూతనిస్తున్నట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సహాయం అందించాలనే ఉద్దేశంతో చేపట్టిన సేవా కార్యక్రమానికి స్థానిక ప్రజల ఆదరణ తెలిపారు. పేదలను ఆదుకోవడంలో ముందుండే ఇలాంటి సేవలు సమాజానికి ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో బత్తుల రామారావు, మారుబోయన శ్రీనివాసరాజు, మన్నెం బాజీబాబు, మాజీ వార్డు సభ్యులు చింతలపూడి తులసీరాం, ఉప్పురెట్టల శ్రీనివాసరావు, మన్నెం సాయిబాబు, మహిళా నాయకురాలు ఉదయగిరి మంగమ్మ, చుండూరు సాంబయ్య, చుండూరు శ్రీనివాసరావు, తన్నీరు రాము పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్‌పై 11న సదస్సు

ప్రజాశక్తి - బాపట్ల

కమిషనర్ రఘునాథరెడ్డి

బాపట్ల పట్టణ మాస్టర్ ప్లాన్ విధి విధానాలపై ఈ నెల 11న పురపాలక సంఘ కార్యాలయంలో ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని కమిషనర్ రఘునాథరెడ్డి తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణ ప్రజల వినతులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్ట ణానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్‌పై 11న మధ్యా హ్నం 3గంటలకు సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలందరూ పాల్గొని మాస్టర్ ప్లాన్ రూప కల్పనపై సలహాలు, సూచనలు చేయాలని కోరారు. ప్రధానంగా మాస్టర్ ప్లాన్ విధానంపై అభ్యంతరాలు తెలపడానికి జనవరి 4 వరకు గడువు పెంచినట్లు తెలిపారు. అభ్యంతరాలు రాతపూర్వకంగా తెలపాలని కోరారు.

మాట్లాడుతున్న యుబి నరసరావుపేట రీజనల్ హెడ్ మాధురి

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - కర్లపాలెం

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం క ృషి చేస్తుందని యూనియన్ బాంక్ నరసరావుపేట రీజనల్ హెడ్ మాధురి అన్నారు. స్థానిక శ్రీ వాసవి ఆర్య వైశ్య కల్యా ణ మండపంలో డ్వాక్రా యానిమేటర్లు, గ్రూప్ సభ్యులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. డ్వాక్రా మహిళలు గ్రూప్ రుణాలు సక్రమంగా చెల్లిస్తూ చిన్న, మధ్య తరహా పరిశ్రమలు స్థాపిస్తూ ఉత్పతిదారులుగా ఎదగాలని అన్నారు. డ్వాక్రా రుణాల తోపాటు చిన్న యూనిట్లు వరకే అంకితం కాకుండా, చిన్న పాటి పరిశ్రమలు వంటివి ఏర్పాటు చేసు కొని తమ బ్యాంకులో రుణాలు తీసుకుంటూ సకాలంలో చెల్లించాలన్నారు. తీసుకున్న రుణాలు సకాలం లో చెల్లిస్తే విద్యా, స్వానిధి, ముద్రా, గృహ, వాహన తదితర అవసర మైన వారికి రుణాలు కూడా మంజూరు చేస్తామని తెలి పారు. ప్రతి నెల 5లోపు రూ.60వేలు రుణాన్ని సకాలంలో కట్టిన వారిని ఉత్తమ గ్రూపులను ఎంపిక చేసి దుశ్శాలువతో సత్కరించారు. కర్లపాలెం, బాపట్ల మేనేజర్ కె మానస, కమలాకర్, డ్వాక్రా సిసిలు శివకోటేశ్వరరావు, రాఘవ, భాను, శ్రీనివాసరావు, సందీప్, బిసి పాయింట్ పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

ప్రజాశక్తి - బల్లికురవ

నియోజకవర్గం పరిధిలోని పంచాయతీ రాజ్ శాఖ పరిధిలోని కీలకమైన రోడ్ల నిర్మాణంకు ప్రభుత్వం నుంచి రూ.21.66కోట్ల నిధులు మంజూరైనట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్‌లకు నియోజకవర్గ ప్రజల తరపున ఆయన క ృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మరమ్మతులకు నోచుకోని పంచాయతీరాజ్ రోడ్లను పునర్నిర్మించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగానే పలు రోడ్లకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. రూ.1.93 కోట్లతో దైవాలరావూరు నుండి పమిడిపాడు వరకు (వయా బొల్లవరప్పాడు), రూ.2.28 కోట్లతో ఎన్ఆఆర్‌టి రోడ్డు నుంచి బొడ్డువానిపాలెం వరకు రోడ్డు నిర్మాణం, రూ.1.60 కోట్లతో ఎంఆర్ రోడ్డు నుంచి పాత మద్రాస్ రోడ్డు వరకు (వయా కె రాజుపాలెం, కొరిశపాడు) రోడ్డు అభివ ృద్ధి, రూ.4.10 కోట్లతో కొండమంజులూరు నుండి కల్లంవారిపాలెం వరకు రోడ్డు నిర్మాణం, రూ.4.35 కోట్లతో ఉప్పుమాగులూరు నుండి కొణిదెన వరకు రోడ్డు, రూ.2.91 కోట్లతో బొమ్మనంపాడు నుండి చెరుకుంపాలెం వరకు రోడ్డు, రూ.3.25 కోట్లతో కాకానివారిపాలెం నుండి బొమ్మనంపాడు వరకు రోడ్డు, రూ.1.24 కోట్లతో నాగులపాడు నుండి కొంగపాడు డొంక వరకు రోడ్ల అభివ ృద్ధి వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో నియోజకవర్గ అభివ ృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.

మార్టూరు : నియోజకవర్గంలో గ్రామీణ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు జిఒ 970 మంగళవారం విడుదల చేసింది. నియోజకవర్గంలో 7 రహదారులను రూ.10 కోట్లతో అభివ ృద్ధి చేయను న్నట్లు ప్రకటించారు. 21 కిలోమీటర్ల రహదారులు నిర్మించనున్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఈ రహదారులను పునర్నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వం ఆమోదించింది. యద్దనపూడి మండలంలోని ఎన్‌హెచ్ 5 నుంచి అనంతవరం వరకు రూ 2.20 కోట్లు, పర్చూరు మండలం చెరుకూరు ఆర్ అండ్ బి రోడ్డు, ఏదుబాడు రోడ్డు (అడుసుమల్లి) రూ.26 లక్షలు, ఎన్‌హెచ్ 16 నుంచి రాజుగారిపాలెం రూ.1.76 కోట్లు, మార్టూరు మండలం బొబ్బేపల్లి, రాజుగారిపాలెం రోడ్డుకు రూ.77 లక్షలు, స్వర్ణపాలెం, స్వర్ణ రోడ్డుకు రూ.1.97 కోట్లు, ఇంకొల్లు, కడవకుదురు ఆర్ అండ్ బి రోడ్డు నుంచి ముప్పాళ్ళ, ఉప్పుగుండూరు వయా భీమవరం రోడ్డు రూ.2.26 కోట్లు, కడవకు దురు, చిన్నగంజాం ఆర్ అండ్ బి రోడ్డు నుంచి మున్నం వారిపాలెం వరకు రోడ్ల నిర్మాణానికి రూ.82 లక్షలు మంజూరు చేశారు. గత ఐదేళ్లుగా రోడ్లు అభివ ృద్ధికి నోచుకోక అస్తవ్యస్తంగా ఉండగా నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఏలూరికి ఆయా గ్రామాల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

డిప్యూటీ ఎంపిడిఒలకు సన్మానం

ప్రజాశక్తి - బాపట్ల

సుదీర్ఘ కాలం పంచాయతీ కార్యదర్శులుగా ప్రజలకు విశేష సేవలందించిన వారికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించడం ఎంతో ఆనందంగా ఉందని ఎంపీపీ చిన్ని పోతుల హరిబాబు అన్నారు. పదోన్నతి పొందిన డిప్యూటీ ఎంపిడిఒలకు ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన సన్మాన సభలో ఆయన మాట్లాడారు. పదోన్నతి పొందిన అధికారులు భవిష్యత్తులో పేదలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు. గ్రామ పంచాయతీల అభివ ృద్ధిలో అంకిత భావంతో పని చేసిన ఐదుగురు కార్యదర్శులకు డిప్యూటీ ఎంపిడిఒలుగా పదోన్నతి లభించడం అభినందనీయ మని అన్నారు. డిప్యూటీ ఎంపిడిఒలుగా పదోన్నతి

డిప్యూటీ ఎంపిడిఒలకు సన్మానం

పొందిన బివి జనార్ధనరాజు, పల్నాటి శ్రీరాములు, బి సుధాకర్, జున్ను మరియమ్మ, షేక్ అబ్దుల్ ఖాదర్ జిలానీలను ఘనంగా సత్కరించారు. డిప్యూటీ ఎంపిడిఒ జి రామకృష్ణ, పంచాయతీ రాజ్ ఎఇ మోహనరావు, వెలుగు ఎపిఒ సురేష్, ఎన్ఆర్ఈజీఎస్ ఎపిఒ రామకుమార్ పాల్గొన్నారు.

ఎంటర్‌పెన్యువర్‌షిప్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కాలేజిలో ఎంటర్‌పెన్యువర్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఎంబిఎ విద్యార్థులకు మంగళవారం వర్క్‌షాపు మంగళవారం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్ బాబు తెలిపారు. ఈ వర్క్‌షాపుకు ఒంగోలు రూడ్‌సెట్ డైరెక్టర్ పి శ్రీనివాసరెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కావలసిన లక్షణాలు, సమాజంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తల ప్రాముఖ్యత వివరించారు. వర్క్‌షాపుకు డాక్టర్ ఎస్ చాంద్ బాషా కో ఆర్డినేటర్‌గా వ్యవహరించినట్లు తెలిపారు. సెమినార్‌లో ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ ఆర్ ఇమ్మానియేల్, వివిధ విభాగాల హెచ్ఒడిలు, ఆధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలలు ప్రైవేటుపరం చేస్తే ఊరుకోం

ప్రజాశక్తి - బాపట్ల

ప్రజల సొత్తుగా ఉన్న వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేస్తామంటే చూస్తూ ఉరుకునేది లేదని మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. వైద్య కాలేజీలను పిపిపి పద్ధతిలో ప్రవేటీకరించడానికి వ్యతిరేకంగా వైసిపి చేపట్టిన కోటి సంతకాలకు సంబంధించిన పుస్తకాల ప్యాకింగ్ సందర్భంగా వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 15న పట్టణంలో డిఎంపల్లి నుండి చీలు రోడ్డు వరకు ప్రదర్శన నిర్వహించి అక్కడి నుండి తాడేపల్లికి చేర్చనున్నట్లు చెప్పారు. ఆరోగ్య శ్రీ క్రింద రూ.9600 కోట్లు పెండింగులో పెట్టి పేదవాళ్ళ ఆరోగ్యంతో టిడిపి చెలగాటం ఆడుతున్నారని అన్నారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి, పట్టణ, మండల అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, ఉయ్యూరు లీలా

కోటి సంతకాల ప్రతులతో కోన రఘుపతి

శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య, నాయకులు కూనపురెడ్డి ఆవినాష్ నాయుడు, జోగి రాజా, ఇనగలూరి మాల్యాద్రి, కటికల యోహోషువా, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

వేమూరు : ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు ఆధ్వర్యంలో సేకరించిన సంత కాల ప్రతులు తరలిస్తున్నట్లు అశోక్ బాబు తెలిపారు.

స్పెల్ బి పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆత్మవిశ్వాసం ముఖ్యం

ప్రజాశక్తి -సంతమాగులూరు

విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో తడబాటు లేకుండా సమాధానం చెప్పుటమే స్పెల్ బి కార్యక్రమం ఉద్దేశమని ఎంఈఓ వి కోటేశ్వరరావు, దినేష్ కుమార్ తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో సంతమాగులూరు కాలనీ పాఠశాల్లో మండల స్థాయి స్పెల్ బి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఒక్కొక్క తరగతికి 1500 పదాలతో స్పెల్ బి పోటీ నిర్వహించారు. ఒక్కొక్క తరగతి నుండి 12 టీంలు పాల్గొన్నాయి. 3వ తరగతి 12, 4వ తరగతి నుండి 12, 5వ తరగతి నుండి 12 మొత్తం 36 టీంలు పాల్గొన్నాయి. ప్రాథమిక తరగతిలోనే విద్యార్థులకు వర్డ్ పవర్, స్పెల్లింగ్ అభ్యసనం పెంపొందించుటమే లక్ష్యమన్నారు. ఉపాధ్యా యులు ప్రత్యేక శిక్షణను విద్యార్థులకు అందించుటమే లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపు పరిశీలిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

మద్యం సీసాలు దొరకలేదు..

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కోటపాడులో గల నాలుగు బెల్ట్ షాపుల్లో ఎలాంటి మద్యం సీసాలు దొరకలేదని అద్దంకి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సిఐ ఎ భవాని తెలిపారు. గ్రామంలో సోమవారం రాత్రి ఆ గ్రామ దళిత మహిళలు నాలుగు బెల్ట్ షాపుల్లో మద్యం సీసాలు ఉన్నాయని, వెళ్లి అక్కడున్న మద్యం సీసాలు, ఖాళీ సీసాలను బయటకు తీసుకువచ్చి దగ్ధం చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ ఎస్ఐ విషు?వర్ధనరెడ్డి నాయకత్వంలో ఎక్సైజ్ పోలీసులు గ్రామంలోని నాలుగు బెల్ట్ షాపులను పరిశీలించారు. గ్రామంలోని బత్తుల కొండలు, ఇరగని గోవిందమ్మ, గ్రంధి రామారావు, గ్రంధి మహాలక్ష్మి ఇళ్లను తనిఖీ చేయగా ఎలాంటి మద్యం సీసాలు లభించలేదని చెప్పారు. గ్రంధి రామారావు, గ్రంధి మహాలక్ష్మిలు అనధికార మద్యం సీసాలు కలిగి ఉన్నారని, గతంలో కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా అక్రమంగా మద్యం అమ్మకాలు జరపరాదని, చరిపితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో ఎవరైనా బెల్ట్ షాపులు నడిపిన, మద్యం అమ్మిన తమకు సమాచారం 94409 02497 నెంబరుకు తెలియజేయాలని కోరారు.

సమావేశంలో వైద్యాధికారులు

లక్ష్యాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

ఎయిడ్స్‌ను సమూలంగా నిర్మించేందుకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు సకాలంలో పూర్తి చేయాలని ఎపి ఎస్ఎసిఎస్ జాయింట్ డైరెక్టర్ టి మంజుల పేర్కొన్నారు. జిల్లాలో ఐసిటిసి, పిపిటిసి, డిఎస్ఆర్‌సి, ఎఆర్‌టి లక్ష్యాలపై లింక్ వర్కర్ స్కీం సిబ్బందితో గడచిన నెల సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, లెప్రసీ ఎయిడ్స్ టిబి అధికారి సోమల నాయక్, డాక్టర్ సిద్ధార్థ, బాలసుధ, డిఎన్ఎఒ ఒ సాదిక్, శశిధర్‌రెడ్డి, జానీభాష, చైతన్య, కిరణ్, ఎన్ఎసిపి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభను గుర్తించి.. ప్రోత్సహించాలి..

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి వారు ఏ రంగాలపై ఆసక్తిగా ఉన్నారో, అందులో ఉద్యోగ అవకాశాలు ఉన్న వాటిపై ప్రోత్సహించాలని కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్ తెలిపారు. విద్య,అనుబంధ రంగాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమావేశం నిర్వహించారు. నేటి పౌరులుగా ఎదగాల్సిన విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ చెప్పారు. విద్యారంగంపై అధికారులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. కనీసం రెండేసి కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లోని ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలన్నారు. ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం సమర్థంగా నిర్వహించాలన్నారు. భావి భారత పౌరులుగా ఎదిగే విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పే పాఠశాలలు ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ నేపథ్యంలో పాఠశాలలపై పర్యవేక్షణ మరింత పెరగాలన్నారు. ప్రభుత్వ వసతి గహాలు, జూనియర్ కళాశాలలపై పర్యవేక్షణ పెరగాలన్నారు. ప్రతి డిగ్రీ కళాశాలలో ఎన్‌సిసి తప్పనిసరిగా ఉండాలన్నారు. కళాశాలలో తరచుగా జాబ్ మేళా నిర్వహించాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్ బాపట్లలో భాగంగా విద్యా రంగంలో కెపిఐసి పక్కాగా సాధించాలన్నారు. అధికారులలో నిర్లక్ష్యానికి తావు లేకుండా చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. సమావేశంలో డీఈవో పురుషోత్తం, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిణి రాజదిబోరా, బిసి సంక్షేమ శాఖ అధికారిణి శివలీల, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి జి.అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

స్క్రబ్‌టైఫస్‌పై అవగాహన కల్పించండి

అధికారులకు కలెక్టర్ రాజాబాబు ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్క్రబ్ టైఫస్ జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లాలో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి జల సురక్ష, స్క్రబ్ టైఫస్ జ్వరాలు, ప్రధాన మంత్రి సూర్యఘర్, గహ నిర్మాణాలు, క్యాటిల్ షెడ్స్ నిర్మాణాలు, అభివద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై కలెక్టర్ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడానికి జలసురక్ష మాసంగా నెల రోజులు పాటు తాగునీటి పథకాలను పరిశుభ్రం చేయటం, పైప్ లైన్లు, బోర్లు మరమ్మతులు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ మంజూరు చేసిన గృహ నిర్మాణాలను ఉగాది నాటికి పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వర రావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.జోసఫ్ కుమార్, ట్రాన్స్ కో ఎస్.ఇ కె. వెంకటేశ్వర రావు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ఇ బాల శంకర్రావు పాల్గొన్నారు.

మాతృ మరణాలు అరికట్టండి

జన్మనిస్తూ ఏ తల్లీ మరణించరాదని, గర్భవతి సమయంలో అందించవలసిన అన్ని రకాల వైద్య సేవలు, చికిత్సలు, పరీక్షలు వైద్యాధికారులు సకాలంలో అందించి మాతృ మరణాలను అరికట్టాలని కలెక్టర్ పి.రాజాబాబు వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ శ్రీ రాజాబాబు అధ్యక్షతన మాతృ మరణాల పై ఎండిఆర్ (మెటర్నల్ డెత్ రెవ్యూ) కమిటీ సమావేశం నిర్వహించి జిల్లాలో ఈ సంవత్సరం గత ఆరు నెలల కాలంలో జరిగిన మాతృ మరణాలపై సమీక్షించారు. ఆరు నెలల కాలంలో ముగ్గురు గర్భవతులు మృతి చెందినట్లు అధికారులు వివరించగా, ఆ ముగ్గురు గర్భవతుల మతికి గల కారణాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. సమావేశంలో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర రావు, డిఐఓ డా కమలశ్రీ, రిమ్స్ గైనకాలజీ హెడ్ డాక్టర్ సంధ్యారాణి, మత్తు మందు విభాగం హెడ్ డాక్టర్ జయసుందరం, జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవల కోఆర్డినేటర్ డాక్టర్ హేమంత్, పలువురు వైద్యాధికారులు, ప్రయివేటు ఆసుపత్రుల ప్రతినిధులు పాల్గొన్నారు.

టెట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించండి

అధికారులకు కలెక్టర్ రాజాబాబు ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఏపీ టెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో ఆయన ఛాంబర్‌లో ఏపి టెట్ పరీక్షల నిర్వహణపై అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏపీ టెట్ పరీక్షలు ఈనెల 10 నుండి 21 తేదీ వరకు నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ పరీక్షలకు 810 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. జిల్లాలో టెట్ పరీక్షలు నిర్వహించడానికి 8 కేంద్రాలను ఏర్పాటు చేశామని, పరీక్షలు నిర్వహించడానికి ప్రత్యేక అధికారులను కూడా నియమించామన్నారు. ఈనెల 10 నుండి జరిగే టెట్ పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3. 30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండవ సెషన్ పరీక్షలు జరుగుతాయన్నారు. . టెట్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లోకి గంట ముందుగా చేరుకోవాలని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లకు అనుమతి లేదని ఈ విషయాన్ని గమనించాలని ఆయన అభ్యర్థులకు తెలియజేయాలన్నారు. ఏ.పి.టెట్ పరీక్షలకు ఉదయం పూట 510మంది, సాయంత్రం జరిగే పరీక్షలకు 300 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.ఈ నెల 10 తేదీ నుండి 21 తేదీ వరకు జరిగే ఏపీ టెట్ పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో టెట్ పరీక్షలు జరిగే కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. టెట్ పరీక్షలు నిర్వహించే కేంద్రాలలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఆయన విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు. సమావేశంలో డైట్ ప్రిన్సిపల్ ఎస్. సుబ్బారావు, డిప్యూటీ డి.ఇ.ఓ చంద్రమౌళి, ఏ.డి వరప్రసాద్ పాల్గొన్నారు.

నిషేధిత భూముల జాబితా నుంచి తొలగింపునకు

దరఖాస్తు చేసుకోండి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నిషేధిత భూముల జాబితా నుంచి భూమిని తొలగించాలంటే గ్రామ, వార్డు సచివాలయంలో రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సదరు భూముల సమస్యలకు రెవెన్యూ కార్యాలయంలో ఎవరినీ సంప్రదించాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా నిషేధిత భూముల జాబితా నుండి తొలగించడానికి, వెబ్ ల్యాండ్‌లో తప్పులు, పొరపాట్లు సవరించడానికి, ఐజిఆర్ఎస్ పోర్టల్‌లో పేర్లు తొలగించడానికి, రెవెన్యూ రికార్డుల్లో భూమి స్వభావాన్ని మార్పు చేయడానికి, భూమి సబ్ డివిజన్ చేయాల్సి ఉంటే నేరుగా సచివాలయానికి వెళ్లి ప్రభుత్వం నిర్ణయించిన నామమాత్రము రుసుము రూ.50 నుంచి రూ.150 చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఎఫ్ లైన్ పిటీషన్(భూమి కొలతలు)కు భూమి కొనుగోలు, పేరు మార్పునకు నేరుగా సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇదే పద్ధతిలో సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే నేరుగా కలెక్టర్ దగ్గరకు అవి వస్తాయన్నారు. రెవెన్యూ కార్యాలయాలకు వెళ్లడం, ఇతరులను ఆశ్రయించడం మంచి పద్ధతి కాదని సూచించారు. కేవలం ఆన్‌లైన్ దరఖాస్తు, నామమాత్రము రుసుము ద్వారానే భూమి సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని తెలిపారు.

ఎన్జీవో అసోసియేషన్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

అధ్యక్ష, కార్యదర్శులుగా శరత్‌బాబు, కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎన్జీవో అసోసియేషన్ ప్రకాశం జిల్లా కొత్త కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది.. జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా వరుసగా 4వ సారి కూచిపూడి శరత్‌బాబు, ఆర్‌సిహెచ్ కృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. ఎపిఎన్జీవో అసోసియేషన్ ప్రకాశం జిల్లా ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మంగళవారం ఒంగోలు ఎన్జీవో హోమ్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఒక్కొక్క పోస్టుకు ఒక్కో అభ్యర్థి నామినేషన్ దాఖలు పరచగా ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు ప్రకటించారు. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి రాంప్రసాద్, నెల్లూరు జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ వ్యవహరించారు. ఈ

శరత్‌బాబు, కృష్ణారెడ్డి

సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎపి ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ.విద్యాసాగర్ కొత్తగా ఎన్నికైన ప్రకాశం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.రమణ, అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

రూ.10.26 కోట్లతో రోడ్ల మంజూరు

ప్రజాశక్తి-చీమకుర్తి

సంతనూతలపాడు నియోజకవర్గంలో రూ.10.26 కోట్లతో పంచాయతీరాజ్ రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి నిధులు మంజూరు చేసింది. సంతనూతలపాడు నుంచి మైనంపాడు వరకు రోడ్డుకు రూ.1.72 కోట్లు మంజూరయ్యాయి. హెచ్ నిడమానూరు అమ్మనబ్రోలు రోడ్డు నుండి టి అగ్రహారం వరకు రూ.1.03 కోట్లు, మల్లవరం నుండి చిన్నమల్లవరం రోడ్డుకు రూ.0.76 కోట్లు మంజూరయ్యాయి. చీమకుర్తి మండలం పిడతలపూడి నుండి చినరాయుడుపాడు వరకు వయా భూసురపల్లి మీదుగా రూ.1.83 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. చీమకుర్తి నుండి ఖమ్మంపాడు రోడ్డుకు రూ 2.08 కోట్లు మరియు నిప్పట్లపాడు నుండి ఊబ చెత్త పాలెం వరకు రెండు కోట్లు మంజూరైనట్లు సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లు

అధికంగా చేసిన వారికి అవార్డులు

కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లాలో ధాన్యం కొనుగోలులు అధికంగా చేసిన వారికి అవార్డులు, ప్రత్యేక సన్మానం చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ధాన్యం కొనుగోలుపై పౌర సరఫరాలశాఖ, పౌరసరఫరాల సంస్థ అధికారులతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ డిసెంబర్ నెలలో అధికంగా జరగనుందని కలెక్టర్ చెప్పారు. ధాన్యం పంట కోతకు రాకముందే అధికారులు ఆ గ్రామాలను సందర్శించాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాలలో విక్రయించుకునేలా చైతన్య పరచాలి, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలపై ముందస్తుగా అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏ రైతు సేవ కేంద్రాలలో అధికంగా ధాన్యం కొనుగోలు చేస్తారో సదరు గ్రామ వ్యవసాయ సహాయకునికి, పౌరసరఫరాల ఉపతాహసిల్దార్, మండల తహసిల్దార్ కు అవార్డు ఇవ్వడంతోపాటు ప్రత్యేకంగా సన్మానం చేస్తామని కలెక్టర్ ప్రకటించారు. భారత గణతంత్ర దినోత్సవం రోజున వారికి అరుదైన సన్మానం లభిస్తుందన్నారు. సమావేశంలో పౌర సరఫరాల శాఖ అధికారి జమీర్ బాషా, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ఆదాయ వనరులను పెంచుకోవాలి..

పంచాయతీలలో ఆదాయ వనరులను అధికారులు పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివద్ధి కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. పంచాయతీల అభివద్ధి కోసం ఆదాయ వనరులు పెంచడానికి ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. ప్రస్తుతం ఇంటి పన్నులు, నీటి పనులు బకాయిలు లేకుండా వసూలు చేయాలన్నారు. పంచాయతీలలో వాణిజ్య అవసరాలు, ఇతర అవసరాలకు అద్దెకు ఇచ్చిన భవనాల అద్దెలను సక్రమంగా వసూలు చేయాలన్నారు. ప్రస్తుతం బయట మార్కెట్లో డిమాండుకు తగినట్లుగా దుకాణాల అద్దెలు పెంచాలన్నారు. జిల్లాలో పంచాయతీ భవనాలు, అద్దెల వివరాలపై సమగ్ర నివేదిక పంపాలని సూచించారు. తద్వారా వచ్చే నిధులతో ఆయా పంచాయతీలలోని గ్రామాలలో అభివద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సమావేశంలో డిపిఓ ప్రభాకర్ రావు, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఏడి అల్తాఫ్, డ్వామా పిడి విజయలక్ష్మి, అన్ని మండలాల ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు హెల్త్ కార్డులు

ఎన్టీఆర్ హెల్త్ కార్డుల ద్వారా అనాథ పిల్లలకు మెరుగైన వైద్యం ఉచితంగా అందుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. మహిళ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడిచే శిశు గహంలోని అనాధ శిశువులకు ఎన్టీఆర్ హెల్త్ కార్డులను కలెక్టర్ మంగళవారం అందజేశారు. నూతనంగా ప్రభుత్వం జారీ చేసిన ఎన్టీఆర్ హెల్త్ కార్డులను కలెక్టర్ విడుదల చేశారు. అనంతరం శిశు గహంలోని ముగ్గురు అనాథ శిష్యులకు కార్డులను పంపిణీ చేశారు.